# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 19, ఏప్రిల్ 2023 | 16 పేజీలు






2లో...

## యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ స్వామివారి సేవలో మంచు కుటుంబం

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

యాదాద్రి భువనగిరి జిల్లా యాదాద్రి గుట్టపై గల శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారిని మంగళవారం సినీ నటులు మంచు లక్ష్మి, మంచు మనోజ్

### రంజాన్ వేళలు

ఇఫ్తార్

సా॥ 06 : 35

సహర్

ఉ॥ 04 : 30



## దేశానికే తెలంగాణ వైద్యం ఆదర్శనీయం

వివరాలు 2 లో..

**మంత్రి హరీష్‌రావు**

- చౌటుప్పల్‌లో రూ.36 కోట్లతో వంద పడకల ఆస్పత్రి మంజూరు

చౌటుప్పల్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

దేశంలోనే వైద్య రంగంలో తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. ఉప ఎన్నికల్లో ఈ ప్రాంత ప్రజలకు సిఎం కేసిఆర్ ఇచ్చిన మాట ప్రకారం చౌటుప్పల్‌లో రూ.36 కోట్లతో వంద పడకల ఆస్పత్రిని మంజూరు



## నగదు బదిలీ వైపు గొల్ల కురుమల మొగ్గు

గుండాల, ప్రభాతవార్త

గత అక్టోబర్ నెలలో జరిగిన మునుగోడు ఉప ఎన్నికను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పంపిణీ బదులు నగదు బదిలీకి పచ్చ జెండా ఊపింది. రాష్ట్రంలోనే ఓ పైలెట్ ప్రాజెక్టుగా మునుగోడు నియోజకవర్గంలో శ్రీకారం చుడుతూ అందుకు అవసరమైన ఆదేశాలను జారీ చేసింది. గొర్రెల పెంపకం దారులను ఆర్థికంగా పరిపుష్టి చేయాలని, మాంసం ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలనే లక్ష్యంతో ఇప్పటికే అమలు చేస్తున్న గొర్రెల పంపిణీ పథకంలో మార్గదర్శకాలను సవరించింది. ప్రస్తుతం పశు వైద్యులు లబ్దిదారులను ఇతర రాష్ట్రాలకు తీసుకెళ్ళి గొర్రెల కొనుగోలు చేసిన పద్దతి ఉండగా మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో సుమారుగా 7,600 మందికి ఒక్క రోజులోనే ఆన్‌లైన్‌లో నగదు బదిలీ చేసే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

2 లో..



- గొర్రెల పంపిణీ వద్దే వద్దు అంటున్న గొర్ల కాపరులు
- డీడీల చెల్లింపునకు మొగ్గు చూపని లబ్దిదారులు



## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి

: అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

తిప్పర్తి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేసవి తీవ్రత దృ ష్ట్యా

2లో...

## ఆలేరు నియోజకవర్గంలో చివరి ఎకరం వరకు.. గోదావరి జలాలు

- మోటకొండూర్, ఆత్మకూరు(ఎం) మండలాలకు సాగునీళ్లు
- బునాదిగానీ కాల్వకు 16వ ప్యాకేజీకి అనుసంధానం

**క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్**

2లో...



భువనగిరి ప్రభాతవార్త:

2018 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆలేరు నియోజకవర్గంలో ప్రతి ఎకరానికీ సాగు జలాలను అందిస్తామని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి అన్నారు. కాళేశ్వరం 16 ప్యాకేజీకి బునాది గానీ కాలువను అనుసంధానం చేపట్టగా ఇందుకు సంబంధించిన పనులు ముమ్మరంగా సాగుతున్నాయని తెలిపారు. మంగళవారం భువనగిరి మండలంలోని ఎర్రబెల్లి గ్రామంలో నిర్మించిన క్రాస్ రెగ్యులేటర్ నుంచి ఆత్మకూరు(ఎం) మండలం వరకు స్వంత నిధులతో చేపట్టిన పనులను కాళేశ్వరం 16వ ప్యాకేజీ ఈఈ



2లో...

## గురుకుల ఉద్యోగాల దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

**దరఖాస్తుదారులకు ఓటీఆర్ తప్పనిసరి**

**9,231 ఉద్యోగాల భర్తీ**

నడిగూడెం, ప్రభాతవార్త

పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థుల అభ్యున్నతికి రాష్ట్రంలో గురుకుల విద్యాలయాలను ఏర్పాటు చేశారు. ఎంతో మంది పేద విద్యార్థులకు ఈ విద్యాలయాలు ఒక వరం. అందరికీ ఈ పాఠశాలల్లో చేరే అవకాశం దొరకదు. ప్రవేశ పరీక్ష రాసి ప్రతిభ కనబర్చి అధిక మార్కులు సాధించిన విద్యార్థులకే గురుకుల పాఠశాలల్లో సీట్లు లభిస్తాయి. ప్రస్తుతం 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు కొన్ని గురుకుల పాఠశాలలు, ఇంటర్మీడియట్ వరకు మరికొన్ని పాఠశాలలు ఉన్నాయి. గురుకుల డిగ్రీ కళాశాలలు కూడా ఏర్పాటు చేశారు. లక్షలాది మంది విద్యార్థులకు చదువుకునే అవకాశం కల్పించారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ప్రభుత్వమే కల్పిస్తుంది. కరిక్యులర్,

# నగదు బదిలీ వైపు గొల్ల కురుమల మొగ్గు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఉప ఎన్నిక షెడ్యూల్ విడుదలైన రోజే ఆఘమేఘాల మీద నిర్ణయం తీసుకోవడంతో గొల్ల కురుమలు కుటుంబాల్లో ఆనందం వ్యక్తం అయ్యాయి. ఉప ఎన్నికల్లో ఓటర్లను ఆకర్షించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును చేపట్టిందని. అప్పట్లోనే ప్రతి పక్షాలకు చెందిన నేతలు గగ్గోలు పెట్టారు. రెండో విడతలో ఉన్న 7,600ల మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.1,31,250 చొప్పున రూ.99.75 కోట్ల నగదు బదిలీని గత సంవత్సరం అక్టోబర్ 3న ప్రభుత్వం జమ చేసింది. అయితే కొద్ది రోజులకే లబ్ధిదారులు సదరు డబ్బులు విత్ డ్రా చేసుకోకుండా సంబంధించిన అధికారులు ఫ్రీజ్ చేసిపెట్టారు. అప్పటికే అనేకమంది లబ్ధిదారులు తమ ఖాతాలో జమ అయిన డబ్బులను దర్జాగా డ్రా చేసుకున్నారు. ఈ పరిస్థితులో సంబంధిత అధికారులు సదరు లబ్ధిదారుల నుండి బ్యాంకు నుండి విత్ డ్రా చేసుకున్న నగదును తిరిగి రాబట్టేందుకు సంబంధిత అధికారులు పడరాని పాట్లు పడుతున్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 31,882 మంది లబ్ధిదారులకు గొర్రెలు పంపిణీ చేయాల్సి ఉండగా అందులో 13,276 మందికి పంపిణీ చేశారు. అందులో గుండాల మండలంలో 1,068 మంది లబ్ధిదారులకు గొర్రెలు పంపిణీ చేయాల్సి ఉంది. ఇప్పటికే 3,269 మంది లబ్ధిదారులు రూ.43, 750 చొప్పున డీడీలు చెల్లింపు జరిగాయి. సకాలంలో గొర్రెల పంపిణీ చేయకపోవడంతో విసిగిపోయిన 643 మంది లబ్ధిఆరులు డీడీ వాపస్ తీసుకున్నట్లు తెలుస్తోంది. మునుగోడులో జరిగిన ఉప ఎన్నికల పథకం పునః ప్రారంభమైంది. ఫైలెట్ ప్రాజెక్టుగా నగదు బదిలీని అమలు చేసేందుకు గత 6 నెలలు కింద ప్రభుత్వ పచ్చ జెండా ఊపింది. వివిద పార్టీలకు చెందిన గొల్ల కురుమ నేతలు నగదు బదిలీని అమలు చేయాలని ఏకగ్రీవ తీర్మానం చేస్తున్నారు. అన్ని జిల్లాల్లోని లబ్ధిదారులు కూడా ఇదే విధానం అమలు చేయాలని కోరుతూ సంఘాల వారీగా తీర్మాణాలు చేస్తున్నారు. ఇక మూడో విడత నుండి ఎకరానికి రూ.5వేల చొప్పున నగదు బదిలీ చేస్తూ వస్తున్నారు. ఇలాగే గొర్రెల పంపిణీ పథకాల్లో కూడా నగదు బదిలీని అమలు చేయాలన్న డిమాండ్ వ్యక్తమవుతుందని, ఇదిలా ఉండగా నగదు బదిలీ ద్వారానే గొర్రెల పంపిణీ చేపట్టాలని కోరుతూ గొర్రలె మేకల పెంపకం దార్ల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ ఎస్.రాంచందర్‌కు వినతిపత్రాన్ని అందించారు. అనంతరం సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ మాట్లాడుతూ .. ఎన్నో ఉద్యమాల తరువాత రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత గొర్రెల పంపిణీ ప్రారంభించడానికి సన్నాహాలు చేయడం అభినందనీయమన్నారు. గొల్ల కురుముల ఆర్ధికాభివృద్ధి కోసం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని, ఈ సారి దళారుల ప్రమేయం లేకుండా అక్రమాలకు తావు లేకుండా లబ్ధిదారులకు నగదు బదిలీ చేసి వారికి నచ్చిన చోటనే కొనుగోలు చేసుకునే వెసులుబాటు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# దేశానికే తెలంగాణ వైద్యం ఆదర్శనీయం : మంత్రి హరీష్‌రావు

**(మొదటి పేజీ తరువాయి..)**

చేయడం, నిర్మాణ పనులను రాష్ట్ర మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, కలెక్టర్ పమేలా సత్పత్రి, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు తదితరులతో కలిసి ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారిపై నిత్యం ప్రమాదాలు జరుగుతూ ఎంతో మందికి సరైన వైద్యం అందక ప్రాణాలు కోల్పోయారని, అలాంటి వారినికి మెరుగైన వైద్యం అందించేందుకు జాతీయ రహదారిపై ఉన్న చౌటుప్పల్‌లో వంద పడకల ఆస్పత్రిని ఏర్పాటు చేశామన్నారు. నియోజవకర్గంలోని మర్రిగూడ మండలంలో 30 పడకల ఆస్పత్రిని మంజూరు చేసుకున్నామన్నారు. నాంపల్లి, చండూరు, మర్రిగూడ, నారాయణపురం మండలాల్లోని పిహెచ్‌సిలను 24/7 ఆస్పత్రులుగా మార్చి మౌళిక వసతులు, వైద్యులను ఏర్పాటు చేయాలని స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి కోరిన వెంటనే వాటిని 24/7 ఆస్పత్రులుగా మార్చుతూ తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వైద్య రంగంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రూ.1300 కోట్ల నిధులతో పనులు జరుగుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత నల్లగొడం జిల్లాకు సిఎం కేసిఆర్ ఎంతో చేశారన్నారు. వచ్చిన వచ్చాక నాలుగు మెడికల్ కళాశాలలను మంజూరు చేస్తే అందులో రెండు ఉమ్మడి నల్లగొండ అయిన నల్లగొండ, సూర్యాపేట జిల్లాలకు కేటాయించారన్నారు. రాష్ట్రం రాక ముందు మూడు డయాలసిస్ సెంటర్లు 3 ఉంటే ఇప్పుడు అవి వంద సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. డయాలసిస్ రోగులకు, వైద్య సేవలతో పాటు ఉచిత బస్‌పాస్ సౌకర్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. తంగడపల్లి పిహెచ్‌సికి రూ.90 లక్షలు మంజూరు చేశామన్నారు. గతంలో ఎంబిబిఎస్ చదవాలంటే ఇతర దేశాలకు వెళ్లే వారని, నేడు ఆ సమస్య లేకుండా తెలంగాణ రాష్ట్రంలోనే మెడికల్ కళాశాలలను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. బీబీనగర్‌లోని ఎయిమ్స్ 2018లో ప్రారంభం అయితే మొక్క ప్రధాని మోడీ వచ్చి ప్రారంభించుకోవడం, అంతులో ఓపి తప్పా ఐటి సేవలు లేవన్నారు. ఎయిమ్స్‌పై కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపుతుందన్నారు. కేంద్రం నిధులు ఇవ్వకున్నా సిఎం కేసిఆర్ 8 మెడికల్ కళాశాలలను ప్రారంభించారన్నారు. ఏడాదిలో మరో 9 మెడికల్ కళాశాలలను ప్రాంరభించుకోవడం జరుగుతుందన్నారు. మారుమూల ప్రాంతాల్లో సైతం మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేసిన ఘనత సిఎం కేసిఆర్‌దేనన్నారు. ఏప్రిల్ చివరి లోపు రాష్ట్రం అంతటా న్యూట్రిషన్ కిట్లు అందిస్తామన్నారు. జిల్లాలో కీమో థెరఫీ సేవలు ప్రాంరభిస్తున్నామన్నారు. సూర్యాపేటలో కూడా ఏర్పాటు చేస్తామన్నారు. కేంద్రం తెలంగాణకు ఒక్క మెడికల్ కళాశాల ఇవ్వకున్నా ఈ ప్రాత ప్రజలపై ప్రేమతో విరివిగా మెడికల్ కళాశాలలను సిఎం కేసిఆర్ ఏర్పాటు చేస్తూ తనకున్న పట్టుదలను నిరూపించుకుంటున్నాన్నారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకువసా_మన్నారు. రానున్న రోజుల్లో యాదాద్రి జిల్లాల్లో సైతం మెడికల్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు, నియోజకవర్గంలోని ఎంపిపిలు, జెడ్పీటిసిలు, సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీ శ్రేణులు తదితరులున్నారు.

# గురుకుల ఉద్యోగాల దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

కోకరిక్యులర్ కార్యక్రమాలు అమలు చేస్తూ విద్యార్థుల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది. ముఖ్యంగా నాణ్యమైన విద్యనందించేందుకు అర్హులైన ఉపాధ్యాయులను నియమిస్తుంది. విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్నారు. విద్యార్థులకు చదువు చెప్పడంతో పాటు వారి బాగోగులను కూడా చేసుకునే భృాద్యత విద్యార్థులపైనే ఉంది. దీంతో తల్లిదండ్రులు తమ పిల్లలను గురుకులాల్లో చేర్పించేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. నాణ్యమైన విద్యనందించడంతో పాటు పదవ తరగతి, ఇంటర్మీడియెట్‌లో మంచి ఫలితాలు కూడా సాధిస్తుండడంతో గురుకుల పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది. సీట్ల కోసం క్యూ కడుతున్నారు. గురుకులాల్లో సీటు దొరకడమంటే ఎంతో అదృష్టంగా భావిస్తున్నారు. 1984లో అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత ఎన్‌టి రామారావు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేశారు. సొసైటీని ఏర్పాటు చేసి స్వతంత్ర ప్రతిపత్తిని కల్పించారు. బలహీన వర్గాల విద్యార్థుల అభ్యున్నతికై ఆయన ఈ పాఠశాలలను ఏర్పాటు చేసి అందరి మన్ననలను పొందారు. నాటి నుండి విద్యార్థుల అవసరాల మేరకు ప్రతి ఏటా గురుకుల పాఠశాలల సంఖ్యను పెంచుతూ వచ్చారు. అందుకు అనుగుణంగా సౌకర్యాలు కల్పిస్తూ ప్రభుత్వం పాఠశాలల, విద్యార్థుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల్లో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేసింది. ధరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ఈ నెల 17న ప్రారంభమైంది. గురుకుల పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేయగా అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేస్తున్నారు. తెలంగాణ గురుకుల విద్యా సంస్థల నియామకాల బోర్డు(టిఆర్ఈఐఆర్‌బి) ధరఖాస్తులు చేసుకునేందుకు అనుమతి ఇవ్వడంతో ఈ నెల 17న ధరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. 9231 ఉద్యోగాల భర్తీకి ఈ నెల 5న ప్రభుత్వం 9 నోటిఫికేషన్లు జారీ చేసింది. సోషల్, ట్రైబల్ వెల్ఫేర్, బిసి, మైనార్టీ వెల్ఫేర్ సొసైటీల పరిధిలో గురుకుల పాఠశాలలు నిర్వహిస్తున్నారు. వీటి పరిధిలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల, ఉద్యోగుల భర్తీకి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పోస్టుల వివరాలు, ధరఖాస్తుల ప్ర క్రియ, అర్హతలు తదితర అంశాలు టిఆర్ఈఐఆర్‌బి వెబ్‌సైట్‌లో ఉంచారు. ధరఖాస్తులు చేసుకునే అభ్యర్థులకు ఓటిఆర్(వన్ టైమ్ రిజిస్ట్రేషన్) తప్పనిసరి అని బోర్డు పేర్కొంది. అభ్యర్థులు ఓటిఆర్ నమోదు చేసుకున్న తరువాతే ఉద్యోగాలకు ధరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఒకవైపు ధరఖాస్తులు మరో వైపు ఓటిఆర్ చేస్తుండడంతో సర్వర్‌పై ఒత్తిడి అధికమైంది. దీంతో వెబ్‌పేజి తెరుచుకోక జాప్యం జరుగుతుందని పలువురు అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకటి, రెండు రోజుల్లో సాంకేతిక సమస్యలు తొలగుతాయని అధికారులు అంటున్నారు. ఉద్యోగాలకు ధరఖాస్తులు చేసుకునే జనరల్ అభ్యర్థులు రూ. 1200, ఎస్సీ, ఎస్టీ, బిసి, ఈడబ్ల్యుఎస్, దివ్యాంగుల అభ్యర్థులు ఒక్కొక్క ధరఖాస్తు ఫీజు రూ. 600 చెల్లించాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ ధరఖాస్తులు చేయడంతో సాంకేతిక సమస్యలు తలెత్తితే బోర్డు హెల్ప్‌డెస్క్ నెంబర్‌ను సంప్రదించవచ్చు. అంతే కాకుండా బోర్డు హెల్ప్‌లైన్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాధు చేయవచ్చని బోర్డు అధికారులు అంటున్నారు. ఇదిలా ఉండగా మరికొన్ని పోస్టులకు ఈ నెల 24న ధరఖాస్తులు చేసుకునే ప్రక్రియ ప్రారంభం కానుంది. 2018లో గురుకులాల్లో పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేశారు. నాలుగు స ంవత్సరాల తరువాత తిరిగి నోటిఫికేషన్లు జారీ చేసింది ప్రభుత్వం. ప్రస్తుతం జారీ చేసిన నోటిఫికేషన్లలో లైబ్రరీ, ఫిజికల్ డైరెక్టర్స్, జూనియర్ లెక్చరర్స్, పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్స్, ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్, డ్రాయింగ్, ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్ టీచర్ల పోస్టులను భర్తీ చేయనున్నారు. ధరఖాస్తులు చేసుకునే ప్రక్రియ ప్రారంభం కావడంతో అభ్యర్థులు ప్రిపరేషన్‌పై దృష్టిసారించారు. కోచింగ్‌లకు వెళ్తున్నారు. ఎలాగైనా ఉద్యోగాలు సాధించాలనే పట్టుదలతో అభ్యర్థులు ఉన్నారు.



# యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ స్వామివారి సేవలో మంచు కుటుంబం

**(మొదటి పేజీ తరువాయి..)**

దంపతులు సాంప్రదాయ బద్ధంగా దర్శించుకున్నారు. దేవస్థానానికి విచ్చేసిన వీరికి దేవస్థాన అధికారులు,అర్చకులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. దేవస్థాన పరిసర ప్రాంతాలను చూసి మంత్రముగ్ధులయ్యారు. దేవస్థాన మందిరాన్ని చక్కగా అధునీకరించారని ఆర్ డైరెక్టర్ ఆనందసాయి ఆలయాన్ని కితాబు నిచ్చారు. ముందుగా మంచు లక్ష్మి, మంచు మనోజ్ దంపతులు అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.

# ఆలేరు నియోజకవర్గంలో చివరి మడి వరకు గోదావరి జలాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఖుర్షీద్‌తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నృసింహసాగర(బస్వాపూర్) జలాశయం మెయిన్ రెగ్యూలేటర్ వద్ద నుంచి ప్రారంభమైన ప్రధాన దిగువ కాలువ భువనగిరి ఆరోరా కళాశాల మీదుగా రైల్వే ట్రాక్ బ్రిడ్జ్ నుంచి రాయగిరి కలెక్టరేట్ కార్యాల యం గుండా కేసారం, పెంచికల్పహాడ్, రామచంద్రాపురం, తుక్కాపురం, చందుపట్ల, గౌసనగర్ గ్రామాలను తాకుకుంటూ ఎర్రబెల్లి వద్దకు చేరుకుంటుందన్నారు. ఎర్రబెల్లి వద్ద మరో క్రాస్ రెగ్యూలేటర్ నిర్మించారు. ఇక్కడి నుంచి ప్రధాన కాలువలో డిస్ట్రిబ్యూటరీ కెనాల్(ఓటీ-5) నిర్మించాలని ప్రతిపాదించామని, ఈ డిస్ట్రిబ్యూటరీ కెనాల్ బునాదిగానీ కాల్వకు కలిపామన్నారు. ఈ కాలువ వీరవెల్లి గ్రామాన్ని తాకుతూ మోటకొండూర్ మండలంలోని కాటేపల్లి శివారు గుండా నాంచారి పేట నుంచి ఆత్మకూరు(ఎం) చేరుకుంటుందని చెప్పారు.

**-ఓటి-5 కెనాల్ ద్వారా..**

గతంలో మూసీ నీటిని ఆయా మండలాలకు అందించాలనే లక్ష్యంతో బునాదిగానీ కాల్వ నిర్మాణం చేపట్టామన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో ముందుకు సాగలేదని, అయితే ఇప్పుడు కాళేశ్వరం జలాలను తీసుకొచ్చేందుకు ప్లాన్ చేసిన్నట్లు తెలిపారు. ఓటీ-5 కెనాల్ వీరవల్లి వర్ష బునాదికానీ కాల్వ, కాళేశ్వరం ప్యాకేజీ-16 రెండు సమాంతంగా వస్తున్నాయన్నారు. ఇప్పటికే బునాదిగానీ కాల్వ ఉన్న నేపథ్యంలో రెండు కాల్వలను అనుసంధాన చేసినట్లు తెలిపారు. కాళేశ్వరం జలాలతో భూములన్నీ సస్యశ్యామలం చేయాలన్న సంకల్పంతో బునాదిగీన కాల్వలోనే గోదావరి జలాలను త్వరలో విడుదల చేసి మోటకొండూర్, ఆత్మకూరు మండలాల ఆయకట్టు రైతులకు సాగు జలాలను అందజేయనున్నట్లు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి : అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

**(మొదటి పేజీ తరువాయి..)**



తాగునీరు ఓఆర్ఎస్ ప్యాకేట్లు, నీడ మౌలిక వసతులు కల్పించాలని భాస్కర్‌రావు కొనుగోలు కేంద్రాల నిర్వాహకు లను ఆదేశించారు. మంగళవారం అధనపు కలెక్టర్ నల్లగొండ మండల తిప్పర్తి మాడుగులపల్లి మండలంలో వరిధాన్యం కేంద్రాలను తనిఖీ చేశారు. మాడుగులపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పిఏసిఎస్ ధాన్యం కేంద్రంలో ధాన్యం ఎక్కువ పరిమాణంలో ఉన్నందున హమాలీలను, లారీలను ఏర్పాటు చేసి ధాన్యంను వెంటనే మిల్లులకు తరలించాలని ఆదేశించారు. తిప్పర్తిలో తూకం వేసి కొనుగోలు చేసిన ధాన్యంను తరలించాలని తేమశాతం వచ్చిన ధాన్యం తూకం వేయాలని సూచించారు. నల్లగొండ పట్టణం ఆర్జాలబావి పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో కొనుగోలు రికార్డులను పరిశీలించారు. 14 లారీలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలింపు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అధనపు కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న కేంద్ర ప్రభుత్వం

మునగాల, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తుందని కౌలు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్‌కె సైదా విమర్శించారు. కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన జిల్లా జీపు ప్రచార జాత సోమవారం రాత్రి మండల పరిధిలోని జగన్నాధపురం చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ రాజ్యాంగం మీద ప్రమాణం చేసి రాజ్యాంగాన్ని ధ్వంసం చేయాలని కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగంలో దళితులకు పొందుపచ్చిన హక్కులు, చట్టాలు అమలుకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.



ఆర్ఎస్ఎస్ అడుగు జాడల్లో నడుస్తున్న మోదీ రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతంగా కలిగించే విధంగా పాలన చేస్తూ రిజర్వేషన్లు తొలగించాలని కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చి ఆ స్థానంలో మనువాదాన్ని ప్రవేశ పెట్టాలని చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి, ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షులు బచ్చలకూరి రాంబాబు, ప్రజానాట్య మండలి కళాకారులు పిండిగ గోపి, శ్రీను, రమేష్, యల్లయ్య, వెంకన్న, పార్టీ మండల కార్యవర్గ సభ్యులు వీరబోయిన వెంకన్న, సింగిల్‌విండో డైరెక్టర్ వెంపటి వీరబ్రహ్మం, భూతం వెంకన్న, అ ంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరం పరిశీలన

నడిగూడెం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త



మండలంలోని బృందావనపురం గ్రామంలో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని మంగళవారం బహుజన సమాజ్ పార్టీ నాయకులు పరిశీలించారు. పరీక్షలు చేయించుకున్నారు. ఆ పార్టీ కార్యవర్గ సభ్యులు కొండా భీమయ్యగౌడ్ మాట్లాడుతూ కళ్లద్దాలను వెంటనే అందజేయాలని కోరారు. పరీక్షలు చేసిన అనంతరం కళ్లద్దాలు ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారన్నారు. కంటి వెలుగు పథక ప్రచారానికి ఇచ్చిప ప్రాధాన్యత అమలులో చూపడ ం లేదన్నారు. కళ్లద్దాలు ఇవ్వకపోవడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు శ్రీనివాస్, శ్యామ్, అమర్‌నాథ్, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై జరుగుతున్న దాడులను తిప్పి కొట్టాలి

అనంతగిరి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

దళితులపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలను తిప్పికొట్టాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామానికి రాజ్యాంగ రక్షణ యాత్ర చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కువ శాతం మంది దళితులు, బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం పట్టనట్లుగా వ్యవహరిస్తుందని ఆయన విమర్శించారు. ఏప్రిల్ నెలలో మహానుభావులైన పూలే, అంబేద్కర్ జయంతిలను స్ఫూర్తిగా తీసుకుని దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామన్నారు. రాష్ట్రంలో 56 శాతం మంది ఎస్సీ, ఎస్టీ, బిసి, ముస్లిం మైనార్టీల ప్రజలు ఉన్నారని వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు పూర్తిగా అందడం లేదని, అణగారిన ప్రజలకు కనీస సౌకర్యాలు సమకూరడం లేదన్నారు. తక్షణం రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీనవర్గాల ప్రజల సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో కెవిపిఎస్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో జుట్టుకొండ వీరయ్య, కోటేశ్వరరావు, గోపతి భిక్షమయ్య, వీరయ్య, సాద శ్రీనివాస్, కె. వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, వెంపటి ఉపేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన ఎంపిపి

అనంతగిరి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త



మండల పరిధిలోని ఖానాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని మంగళవారం ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో 18 స వత్సరాలు నిండిన వారంతా కంటి సమస్యలు ఉన్నట్లయితే కంటి వెలుగు శిబిరాలకు ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలన్నారు. పరీక్షలు చేసిన అనంతరం అవసరమైన వారికి మందులు, కళ్లద్దాలు అందించడంతో పాటు అవసరమైన వారికి ఆపరేషన్లు చేయనున్నట్లు తెలిపారు. కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాసరావు, ఎంపీడీవో విజయ, ఎంపీవో జగదీష్, వైద్యాధికారి రంజిత్‌రెడ్డి, కార్యదర్శి అక్షయ్‌తేజ, రఘు, సంతోష్, సహదేవ్, ఎఎన్ఎం ఉమా తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలిగా బచ్చు రాజ్యం

అనంతగిరి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

సూర్యాపేట జిల్లా బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలిగా మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన బచ్చు రాజ్యంను బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య ఆదేశాల మేరకు ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి గాలి శ్రీనివాస్‌నాయుడు, జిల్లా అధ్యక్షుడు ధూళిపాల ధనుంజయనాయుడు, బిసి విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ, బిసి నియోజకవర్గ అధ్యక్షుడు వెంకటరమణచారి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రాజ్యం మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు, గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన వారందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## అభయాంజనేయస్వామి దేవాలయంలో అన్నదానం

కోదాడ టౌన్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త



పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఇటీవల ప్రతిష్టించిన అభయాంజనేయసా ్వమి ఆలయంలో మంగళవారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండే స్వామి వారికి పంచామృతాభిషేకాలు, ఆకుపూజ, పుష్పాలంకరణ వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు కన్నుల పండుగగా నిర్వహించారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు, అన్నదాతల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, కార్యదర్శి కోట తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, దాతలు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పాయిలి కృష్ణయ్య, పెనుగొండ అప్పారావు, నాగమణి, కొంకిమల్ల చంద్రశేఖర్ జ్ఞాపకార్థం ధర్మపత్ని నాగమణి, బాలెబోయిన శ్రీనివాస్, వెంకటరమణ, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ, ఒరుగంటి కృష్ణమూర్తి, వీరేపల్లి రామారావు, పెద్ది శేషు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ముత్తినేని సైదేశ్వర్‌రావు

కోదాడ టౌన్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త



టిటిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా కోదాడ నియోజకవర్గ పరిధిలోని సీనియర్ నాయకులు ముత్తినేని సైదేశ్వరరావును టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌లు నియమించారు. ఈ సందర్భంగా మంగళవారం టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియామకం అయిన ముత్తినేని సైదేశ్వర్‌రావును టిడిపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముత్తినేని సైదేశ్వర్‌రావు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు, రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ కన్వీనర్ ఉప్పగండ్ల శ్రీనివాసరావు, అనంతగిరి మండల కన్వీనర్ చావల శ్రీను, ఉపాధ్యక్షుడు సోమపంగు సహదేవ్, జనార్దన్‌రెడ్డి, వట్టికూటి సైదయ్యగౌడ్, సజ్జా రామ్మోహన్‌రావు, షేక్ బాబా షర్పుద్దీన్, ఎర్రా నర్సయ్య, వివేకానంద, ముత్తవరపు కోటేశ్వరరావు, బండారుపల్లి వెంకటేశ్వర్లు, బొర్రా హనుమంతరావు, నర్రా రమేష్, కనగాల రవి, కాంతారావు, శ్రీరామ్, రాజా, యుగంధర్, ఎం. రామారావు, సుధాకర్, గౌని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉపాధ్యాయుల సంతాపం

నడిగూడెం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త



మండలంలోని చాకిరాల గ్రామానికి చెందిన విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు రాంపల్లి రామచక్రం మంగళవారం మృతి చెందడంతో విశ్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకులు సంతాపం ప్రకటించారు. ఆయన భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మృతి తీరని లోటన్నారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య, మండల అధ్యక్షుడు ఎండి ఖలీల్ అహ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు, కోదాడ డివిజన్ అధ్యక్షుడు గడ ్డం నర్సయ్య, కార్యదర్శి ఎం. వెంకటేశ్వరరావు, విద్యాసాగర్‌రావు, సూర్యప్రకాష్, జిల్లా కౌన్సిలర్ రాంపల్లి వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి గుండు అనంతరాములు, రాంపల్లి ల క్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యదర్శుల నిరసన

అనంతగిరి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జూనియర్ పంచాయితీ కార్యదర్శుల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అనంతగిరి మండలంలో కార్యదర్శులు నిరసన చేపట్టారు. నల్లబా ్యడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. నాలుగేళ్లు అయినా సర్వీస్ క్రమబద్ధీకరించలేదని, ప్రభుత్వం ఇచ్చిన హామీ నిలుపుకోలేదన్నారు. వెంటనే సర్వీస్ క్రమబద్ధీకరిస్తూ జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 28నప జరతలపెట్టిన నిరవధిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అర్వపల్లి హనుమంతరావును పరామర్శించిన శశిధర్‌రెడ్డి

కోదాడ రూరల్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త



మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో అర్వపల్లి హనుమంతరావు మాతృమూర్తి అర్వపల్లి రాంబాయమ్మ గత నెలలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ కోదాడ నియోజకవర్గ మాజీ ఇంచార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి మంగళవారం రాంబాయమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి హనుమంతరావును పరామర్శించారు. ఆయన వెంట జడ్పీటీసీ బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, ఎ ంపిపి బండ్ల ప్రశాంతి కోటయ్య, వట్టికూటి చంద్రకళ నాగయ్య, బిఆర్ఎస్ నాయకులు ఈర్ల పెద్దబ్బాయి, కాకుమాను కోటిరెడ్డి, హసన్‌ఆలీ, కుక్కడపు నాగరాజు, కలకొండ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మహిళకు ఉచిత భోజన సౌకర్యం

పెన్‌పహాడ్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆరోగ్య మహిళా కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి ఆరోగ్య పరీక్షల కొరకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి విచ్చేస్తున్న మహిళల కోసం వారి ఆకలి దప్పికలను ఎరిగి ప్రతి ఒక్కరి మనస్సు తెలుసుకున్న రాష్ట్ర మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి తన సొంత నిధుల నుండి ప్రతి మంగళవారం ఎంపీపీ నెమ్మాది బిక్షం చొరవతో ఉచిత బోజన సౌకర్యాన్ని కల్పించారు. ఈ సౌకర్యాన్ని ఎంపీపీ ప్రారంభించి మాట్లాడారు. మంత్రి మహిళలకు ఉచిత భోజన వసతి కల్పించడం అభినందనీయం అన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యుగేందర్, డాక్టర్ స్రవంతి, పీఏసీయస్ చైర్మన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, ఎంపీటీసీ ఊరుకొండ జానకమ్మ, రాదాకృష్ణ, కోఆప్షన్ షేక్ రఫీ, డైరెక్టర్ గుడెపూరి రవి, అధికారులు ఎపీఎం అజయ్‌నాయక్, ఏపీఓలు రవి, రనపంగ రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధ తాళలేక ఎర్రపహాడ్ గ్రామ పంచాయతీ వర్కర్ మృతి

నూతనకల్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:

ఎర్రపహాడ్ గ్రామపంచాయితీ మల్టీ పర్పస్ వర్కర్ పొదిల అంజయ్య తనకు వస్తున్న చాలీచాలని వేతనంతో కుటుంబ పోషణ భారమై, అప్పుల బాద తాళలేక సోమవారం ఆత్మహత్య చేసుకుని మృతి చెందారు. మృతి చెందిన తమ తోటి గ్రామపంచాయితీ వర్కర్‌కు ప్రబుత్వం నుండి వారి కుటుంబానికి 5 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా అందజేసి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని మండల వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేతనాలను పెంచి తమ వర్కర్స్ ఆత్మహత్యలు జరగకుండా ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్టీ పర్పర్స్ వర్కర్స్ ఉపాధ్యక్షులు గడ్డం వెంకన్న, సభ్యులు కొమ్ము మదు, చింత సురేస్, వెంపటి వెంకన్న, చంటి, ఘంటసాలయ్య, జిల్లా ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకి సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

ఆలేరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:




రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు జర్నలిస్టులకు అందేలా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చర్యలు తీసుకోవాలని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు హనుమకొండ ఉపేంద్ర చారి, జిల్లా ఉపాద్యక్షులు దాసి శంకర్, జిల్ల కమిటీ సభ్యులు యేలుగల కుమారస్వామి పటేల్ అన్నారు. ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో సోమవారం అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిల్లీ, తమిళనాడు, కేరళ ప్రభుత్వాల మాదిరిగా వర్కింగ్ జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం గౌరవ వేతనం అందించాలన్నారు.

## పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

నూతనకల్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:



రైతులు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని లింగంపల్లి మాచినపల్లి పెద్దనేమిల దర్శన పల్లి ఎర్రపహాడ్ చిల్పకుంట్ల వెంకేపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని రైతులను కోరారు. రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, బీఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు మున్నా మల్లయ్యయాదవ్, గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేత


ఆలేరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:



ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో గత నాలుగు సంవత్సరాలుగా అసంపూర్తిగా నిలిచిపోయిన రైల్వే అండర్‌పాస్ రోడ్డును తక్షణమే పూర్తి చేయాలని ఆలేరు బీజేపీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. మంగళవారం స్థానిక రైల్వే గేట్ ఆవరణం నుండి ఒగ్గు కళాకారులతో డోళ్లతో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీతో నిరసన తెలిపి ధర్నా చేపట్టారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక రైల్వే అండర్‌పాస్ నిర్మాణం కోసం బీజేపీ ప్రధాన కార్యదర్శి, దీక్ష కోఆర్డినేటర్ బందెల సుభాష్ ఆధ్వర్యంలో 19వ రోజులుగా దీక్ష చేపట్టడం జరుగుతుందని, స్థానిక ఎమ్మెల్యే ఇప్పటివరకు స్పందించకపోవడం చాలా విడ్డూరమని అన్నారు.

## ఏజీపీ, పీపీలకు ఘనంగా సన్మానం

ఆలేరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:



ఆలేరు పట్టణ కేంద్రంలో ఆలేరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు రావుల రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు భువనగిరి ఏజీపీగా ఎన్నికైన గొట్టిపముల బాబురావు, సబ్ కోర్టు భువనగిరి అడిషనల్ పీపీగా ఎన్నికైన గుడ్ల స్వామి బార్ హాల్‌లో ఎన్నికైన సందర్భంగా మంగళవారం రోజున శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపా ధ్యక్షులు డప్పు వీరస్వామి, జనరల్ సెక్రెటరీ గొట్టిపాముల సాయికృష్ణ, సీని యర్ న్యాయవాదులు జూకంటి రవీందర్, హన్మంత్, కిరణ్‌కుమార్, పొషెట్టి రవి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలలో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ కుష్బూ గుప్తా

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :

మున్సిపాలిటీలలో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ కుష్బూగుప్తా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ శాఖ, ఎస్.ఈ, ఈఈలు, ఏఈలు, మున్సిపల్ కమీషనర్లతో సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీలో జరుగుతున్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. చండూరు, దేవరకొండ మున్సిపాలిటీలలో సమీకృత వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ల కోసం స్థల సమస్యపై మున్సిపల్ కమీషనర్‌లు, తహశీల్దార్లలతో సమావేశమై చర్చించనున్నట్లు తెలిపారు. మిగతా మున్సిపాలిటీలలో సమీకృత వెజ్, నాన్‌వెజ్ మార్కెల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని మున్సిపల్ కమీషనర్లను ఆమె ఆదేశించారు. ప్రతి రోజు మున్సిపల్ కమీషనర్‌లు పనులు పర్యవేక్షించాలని



అన్నారు. పట్టణ ప్రకృతి వనాలను, బృహత్ పట్టణ ప్రకృతి వనంల పనులు నూటికి నూరుశాతం అభివృద్ధి చేయాలని ఆమె అన్నారు. మున్సిపాలిటీలలో మానవ వ్యర్థాల శుద్ధికరణ కేంద్రాలపై సమీక్షిస్తూ ఈ విషయంలో చండూరులో పనులు పురోగతిలో ఉన్నట్లు ఆమె తెలిపారు. మిగతా మున్సిపాలిటీలలో పనులు వేగం పెంచాలని అన్నారు. నకిరేకల్ వైకుంఠదామం స్థల సమస్య పరిష్కారం చేయాలని మున్సిపల్ కమీషనర్‌ను ఆదేశించారు. అంతేగాక మున్సిపాలిటీలలో వైకుంఠదామాల పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. మున్సిపాలిటీలలో ఎస్‌టిపి నిర్మాణంలకు స్థలంలు గుర్తించి నందున పనులు చేస్తున్న ఏజెన్సీలతో ఒక సమావేశం నిర్వహించాలని అధికారులకు ఆమె సూచించారు. ఈసమావేశంలో పబ్లిక్ హెల్త్ ఎస్.ఈ కందుకూరి వెంకటేశ్వర్లు, ఈఈ సత్యనారాయణ, ఏఈలు, డిఈలు, మున్సిపల్ కమీషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు డీసీఎం ఢీ కొనడంతో వ్యక్తి మృతి

తుంగతుర్తి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:



ప్రమాదవశాత్తు డీసీఎం ఢీ కోనడంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కేశపురం గ్రామ సమీపంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. స్తానిక ఎస్ఐ డాని యల్ తెలిపిన వివరాల ప్రకారం ములుగు జిల్లా మంగపేట మండలం పరిధిలోని నరసింహాసాగరి గ్రామానికి చెందిన ఉప్పుల జగదీష్(24) అవివాహితుడు ఇతను గత మూడు సంవత్సరాల నుండి స్నేహ పౌల్ట్రీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో సూపర్‌వైజర్‌గా పనిచేస్తూ ఉన్నాడు. ఈ క్రమంలో మృతుడుతో పాటు మరో లోడ్ చేసుకుని కేశవపురం దగ్గర ఉన్న కోళ్లపారం దగ్గరికి రాత్రి 10 గంటల సమయంలో చేరుకున్నారు. ఈ క్రమంలో మృతుడు డీసీఎం వెనక నిలబడడంతో డ్రైవర్ చూసుకోకుండా అజాగ్రత్తగా డీసీఎంను రివర్స్ తీసుకోవడంతో అది ఢీ కొని తీవ్ర రక్తస్రావం జరిగిందని తెలిపారు. ఇది గమనించిన తోటి సూపర్‌వైజర్‌లు గాయాల పాలైన జగదీష్‌ను కారులో ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మరణించినట్లు నిర్ధారించారు. ఈ మేరకు మృతుడి సోదరుడు ఉప్పల్ ఉపేందర్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని శవాన్ని పోస్టుమార్ధం నిమిత్తం ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఆర్థిక సాయం అందజేత

నూతనకల్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఎర్ర పహాడ్ గ్రామానికి చెందిన రావుల దామోదర్ గత కొద్ది రోజుల కింద అనారోగ్యంతో మృతి చెందగా తుంగతుర్తి ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ ఆదేశానుసారం మంగళవారం వారిని పరామర్శించి ఎంపీటీసీ గాడుదల రజిత లింగరాజు 50 కేజీల బియ్యంను ఆర్థిక సహాయంగా ఆ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎంపీటీసీ గాడుదల అవిలయ్య, ఇరుగు అంజయ్య, అనిల్, అబ్బాస్, శంకర్, సందీప్, వెంకటయ్య, రామస్వామి, నారాయణ, అంజయ్య, అశోక్, నాగన్న, లింగన్న, హరీస్, వెంకటమల్లు, గోపమ్మ, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత రైతు కూలి సంఘం మహాసభను విజయవంతం చేయాలి

ఆలేరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:



ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో జరిగే అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర రెండో మహసభలను విజయవంతం చేయాలని పీవైఎల్ జిల్లా కార్యదర్శి ఇక్కిరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణ కేంద్రంలో స్థానిక సీపీఎంఎల్ న్యూ డెమోక్రసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 25,26, 27 తేదీలలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర రెండవ మహాసభలు వైఎస్ఎస్ గార్డెన్‌లో బహిరంగ సభ ఎస్ కన్వేన్షన్ లో మహాసభలు జరుగుతాయని ఈ మహాసభను రైతు కూలీలు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ఆధ్యాత్మికతతో మనసుకు ప్రశాంతత

నూతనకల్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:



ఆధ్యాత్మికతతోనే మనసుకు ప్రశాంతత లభిస్తుందని సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిదర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జరుగు తున్న సౌనమ్మ జాతర ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ జాతరను ప్రశాంత వాతావరణంలో జరుపుకుని దేవుని ఆశీస్సులు పొందాలని భక్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సిబ్బంది, ఆయా గ్రామాల భక్త ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

మర్రిగూడ, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

ఈ నెల 19న మండలంలోని శివన్నగూడ రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఖుదాభక్షపల్లి, శివన్నగూడ, నామాపురం, మర్రిగూడ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తోటకూరి శంకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పోలీస్ కుటుంబాలకు ఆర్థిక భరోసా

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త



కేతేపల్లి పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన ఎఎస్ఐ వెంకటయ్య సతీమణి లక్ష్మీకు రూ. 7.45 భద్రతా చెక్కును మంగళవారం జిల్లా ఎస్పీ అపూర్వరావు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చనిపోయిన పోలీస్ కుటుంబాలకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా ఉంటుందని, ప్రభుత్వం ద్వారా వారికి రావాల్సిన అన్ని రకాల లబ్ది సాధ్యమైనంత తొందరగా ఇప్పించేలా కృషి చేస్తామని తెలిపారు. పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో చనిపోయిన పోలీస్ కుటుంబాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ మంజుభార్గవి, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు జయరాజు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పౌష్టికాహార కిట్‌ల పంపిణీ

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త



కన్మంత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని జిల్లా టిబి ఆసుపత్రిలో టిబి సోకిన మహిళలకు పౌష్టికాహార కిట్‌లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అనిమల్ల కొండల్‌రావు, ఫౌండేషన్ చైర్మన్ శ్రీదేవిరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన మంత్రి టిబి ముక్త భారత్ అభియాన్‌లో భాగంగా దేశంలో 2025 నాటికి టిబి రహిత భారత్ లక్ష్యంగా పనిచేస్తున్నట్లు వివరించారు. టిబి సోకిన వారు బలవర్ధకమైన పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా టీబీ నుండి బయటపడవచ్చన్నారు. స్వచ్ఛంధ సంస్థలు ముందుకు వచ్చి వీరికి సేవ చేయాలన్నారు. జిల్లాలో 3400 మందిఀ టిబి రోగులు ఉన్నట్లు పేర్కొన్నారు. కన్మంతరెడ్డి ఫౌండేషన్ వారు సహృదయంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ నర్సింహారెడ్డి, జిల్లా టిబి అధికారి కళ్యాణ్ చక్రవర్తి, ఐఎంఏ నీలగిరి అధ్యక్షుడు డాక్టర్ సుచరిత, రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇఫ్తార్ విందు

నిడమనూరు, ఏప్రిల్ 18 ప్రభాతవార్త



మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో మంగళవారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని పటాన్‌చెరు సీఐ నూకల వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ సలీం, మజ్జిద్ సదర్, కోఆప్షన్ మెంబర్ ఎస్‌కె సలీంపాషా, మైనార్టీ సెల్ జానిమియా, వార్డు మెంబర్ ఇబ్రహీం, ఉస్మాన్, హఫీజ్, ఉస్మాన్, సయ్యద్, చాంద్‌పాషా, ఖాదర్ పాషా, అబ్దుల్, అక్బర్, రహీం, ఇసాక్ మౌలానా, ఆలీ తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి స్థాయి పెంపు కొరకు కొనసాగుతున్న నిరహార దీక్ష

మర్రిగూడ, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

మర్రిగూడ మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చాలని కోరుతూ మండల కేంద్రంలో చేపట్టిన రిలే నిరహార దీక్ష మంగళవారం రెండవ రోజుకు చేరింది. మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు టెంట్ వేసి బైఠాయించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్ది పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడంతో పాటు ప్రమాదాలకు గురైన వారిని రక్షించేందుకు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసేందుకు ప్రభుత్వ ఆసుపత్రి స్థాయిని అప్‌గ్రేడ్ చేయాలన్నారు. ప్రభుత్వ



ఆసుపత్రి స్థాయి పెంపు సాధించేంత వరకు దీక్ష కొనసాగిస్తామని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నల్ల యాదయ్యగౌడ్, వైస్ కట్కూరి వెంకటేష్‌గౌడ్, ఉపసర్పంచ్ గొర్రె అలివేలు నరసింహ, ఎల్‌వి శర్మ, వీరమళ్ల లోకేష్‌గౌడ్, గుణగంటి వెంకటేష్, ఆయా పార్టీల మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు పిట్టల శ్రీనివాస్, వెంకటపేట బాలయ్య, మెండు దీపికారెడ్డి, ముద్దం నరసింహగౌడ్, పగడాల లింగయ్య, ఎండి షర్ఫుద్దీన్, అంజయ్య, ఇబ్రహీం, జమ్ముల వెంకటేష్, నక్క తిరుపతయ్య, రఘు, రాజేందర్‌నాయక్, గోపాల్, పుప్పాల యాదయ్య, దామోదర్, శ్రీను నాయక్, నరసింహ, పగడాల అంజి, ప్రకాష్, గుణగంటి శ్రీరాములు, ప్రజా సంఘాల నాయకులు, మండల ప్రజలు బహుళ సంఖ్యలో పాల్గొన్నారు. ఆమరణ నిరహార దీక్షకు మద్దతుగా మర్రిగూడ పరిసర ప్రాంతాల నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మద్దతు తెలుపుతున్నారు.

## దళిత యువకుడు నవీన్‌ది ముమ్మాటికీ పరువు హత్యే

### దోషులను కఠినంగా శిక్షించాలి

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

జిల్లాలోని నిడమనూరు మండలం గుంటిపల్లి గ్రామంలో దళిత యువకుడు ఇరిగి నవీన్‌ను అతి దారుణంగా కుల దురహంకార హత్య చేశారని ఇది ముమ్మాటికీ పరువు హత్యేనని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున అన్నారు. నవీన్ పరువు హత్య విషయమై సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం బాధితుని కుటుంబ సభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, ఎస్పీ అపూర్వరావులకు వేర్వేరుగా కేసు విచారణ నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలని వినతిపత్రాలు అందించారు. అనంతరం ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసులో సత్వరమే విచారణ పూర్తి చేసి ముద్దాయిలకు కఠిన శిక్ష పడే విధంగా ప్రత్యేక న్యాయమూర్తిని, ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను నియమించాలన్నారు. పరువు హత్యగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సంబంధిత యువతి, తల్లిదండ్రులతో పాటు ఎంతటి వారున్నా నిష్పక్షపాతంగా విచారించాలని, ఆ కుటుంబానికి నివాస వసతి గృహం, నష్ట



పరిహారం, జీవనోపాధి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం జిల్లా అధ్యక్షుడు ఆదిమూల శంకర్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బకరం శ్రీనివాస్, తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు పందుల సైదులు, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను, మాల మహానాడు రేఖల సైదులు, చింతపల్లి బాలకృష్ణ, మహాజన సోషలిస్టు పార్టీ నాయకులు బొజ్జ చిన్న, మానుపాటి భిక్షం, పోలే రవి, కట్టెల శివకుమార్, గాదె నరసింహ, బోగిరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వీఓఏల సమస్యలు పరిష్కరించాలి

మర్రిగూడ, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఐకెపి వీఓఎల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల కేంద్రంలో విఓఏలు సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన నిరహార దీక్షలు మంగళవారం రెండవ రోజు కొనసాగాయి. సిఐటియు జిల్లా అధ్యక్షుడు చిన్నపాక లక్ష్మీనారాయణ విఓఎల సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడుతూ ఐకెపి వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అదే విధంగా కనీస వేతనం నెలకు రూ. 26 వేలు ఇవ్వాలని, రూ. 10 లక్షల వరకు సాధారణ భీమా, ఆరోగ్య భీమా సదుపాయం కల్పించాలని, సెర్ప్ నుండి ఐడి కార్డులు ఇవ్వాలన్నారు. ప్రతి నెలా వేతనాలు వీఓఎల ఖాతాల్లో జమ చేయాలన్నారు. అర్హులైన విఓఎలను సీసీలుగా గుర్తించి ప్రమోషన్లు కల్పించాలన్నారు. సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు సమ్మె చేస్తామని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఏర్పుల యాదయ్య, వివోఎల సంఘం మండల అధ్యక్షురాలు రంగినేని చంద్రకళ, ప్రధాన కార్యదర్శి గంట మంజుల, కోశాధికారి పానుగంటి పద్మ, ఉపాధ్యక్షుడు ఐతగోని గోపాల్, బుసిరెడ్డి, యాస మానస, యాదిరెడ్డి, సరిత, సుమలత, భాగ్యలక్ష్మి, శోభ, సిరియాల తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి జగదీష్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

మర్రిగూడ, ఏప్రిల్ 18 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డిని మండల పరిధిలోని మేటిచందాపురం గ్రామానికి చెందిన నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామానికి విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ మంజూరు చేయాలని మంత్రిని కోరగా స్పందించిన మంత్రి వెంటనే మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి, సొసైటీ బ్యాంకు యాదయ్యగౌడ్, చెరుకు లింగంగౌడ్, అశోక్‌గౌడ్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శివపార్వతుల కళ్యాణోత్సవం

మేళ్లచెరువు, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

స్థానిక శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వర స్వామి వారి ఆలయంలో మంగళవారం మాస శివరాత్రి సందర్భంగా శివపార్వతుల కళ్యాణోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. పుణ్యహవచనం, గణపతి హోమం, ముక్కోటి దేవతల ఆహ్వాన పూజ, జీలకర్ర బెల్లం, తలంబ్రాలు, మాంగల్యధారణ, మంగళహారతులు, అన్నప్రసాద వితరణ, గుడి సేవలు, భజనలు, విశేష అర్చనలు కన్నుల పండుగగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వాహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక వెంకటేశ్వరశర్మ, శివ విష్ణువర్ధనశర్మ, శివధనుజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నరసింహారెడ్డి, ధర్మకర్తలు, అభివృద్ధి కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలి



*చిట్యాల రూరల్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త*

యాసంగిలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని విక్రయించేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి దైద రవీందర్ డిమాండ్ చేశారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని సహకార సంఘం కార్యాలయ ఆవరణలో కొద్ది రోజుల నుండి రైతులు కుప్పలుగా పోసిన ధాన్యం రాశులను ఆయన మంగళవారం పార్టీ శ్రేణులతో కలకిసి పరిశీలించి రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సకాలంలో టార్పాలిన్లు అందజేయాలని, కేంద్రాల్లో తగిన సౌకర్యాలు కల్పించి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, గ్రామశాఖ అధ్యక్షులు నమ్ముల విజయ్‌కుమార్‌గౌడ్, మాజీ సర్పంచ్ ఏసిరెడ్డి బుచ్చిరెడ్డి, మాజీ సింగిల్‌విండో చైర్మన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి బండ కిష్టయ్య, నాయకులు దుబ్బ కుమారస్వామి, అంబాల ప్రవీణ్, దోర్నాల రామచంద్రం, బుస్సు మధుసూదన్, బండ లింగస్వామి, నమ్ముల కిరణ్, రెడపాక యాదయ్య, కాసర్ల రాజు, దుబ్బ విఘ్నేశ్వర్, జిల్లా లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు విరాళం అందజేత

*చిట్యాల రూరల్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త*



చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలోని అంబేద్కర్ మెమోరియల్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాల కోసం టిపిసిసి కార్యదర్శి దైద రవీందర్ మంగళవారం నిర్వాహకులకు రూ. 10 వేల నగదును విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, గ్రామశాఖ అధ్యక్షులు నమ్ముల విజయ్‌కుమార్‌గౌడ్, మాజీ సర్పంచ్ ఏసిరెడ్డి బుచ్చిరెడ్డి, మాజీ వైస్ ఎంపిపి బండ కిష్టయ్య, మాజీ సింగిల్‌విండో చైర్మన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, ఆ సంఘం అధ్యక్షుడు బుస్సు మధుసూదన్, కార్యదర్శి దుబ్బ విఘ్నేష్, నాయకులు దుబ్బ కుమారస్వామి, అంబాల ప్రవీణ్, దోర్నాల రామచంద్రం, బండ లింగస్వామి, నమ్ముల కిరణ్, కత్తుల లింగస్వామి, కాసర్ల రాజు, సీమ లింగయ్య, చెరుకుపల్లి నాగరత్నం, రెడపాక యాదయ్య, రెడపాక రాములు, రెడపాక చంద్రశేఖర్, జిల్లా లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే ధాన్యం కొనుగోలు చేయాలి

*కోదాడ రూరల్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త*



ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బుర్రి శ్రీరాములు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిమిర్యాల గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. అనేక చోట్ల ఇంత వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని, ఇంత వరకు మిల్లులను ధాన్యం కొనుగోలు కేంద్రాలకు కేటాయించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు ఇప్పటికే వందల బస్తాల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చారని, ప్రభుత్వం, అధికారులు అలసత్వం వహిస్తున్నారన్నారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంట కల్లాల్లో ఉండడంతో వాతావరణ మార్పులతో ఎప్పుడు వర్షం పడుతుందోనని భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. అధికారులు, ప్రభుత్వం స్పందించి తక్షణమే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లంపల్లి లక్ష్మణరావు, వంకాయలపాటి వెంకటయ్య, అలసగాని బ్రహ్మం, మన్నెం వెంకటేశ్వర్లు, మల్లెంపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామి పనులపై సమాజిక తనిఖీ

*దేవరకొండ,18ఏప్రిల్,ప్రభాతవార్త :*



గ్రామాలలో వలసలు నివారించి కూలీలకు స్థానికంగా పనులు కలిపంచాలనే ఉద్యేశ్యంతో ప్రభుత్వం జాతీయ ఉపాధిహామి పథకం అమలు చేస్తున్నది. ఈ పథకంలో భాగంగా జాబ్ కార్డు కలిగిన ప్రతి వ్యక్తికి ఏడాదిలో 100 రోజులపాటు పని కల్పించనుండగా , ఈ పథకంలో చేపట్టే పనులు,కూలీల చెల్లింపులు పారదర్శకంగా ఉండేలా ప్రభుత్వం ప్రతి ఏడాది సామాజిక తనిఖీ నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా తనిఖీ బందాలు ఈ ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనుల వివరాలను క్షేత్ర స్థాయిలో తనిఖీ నిర్వహిస్తారు. అనంతరం మండల స్థాయిలో ప్రజా వేదిక సభ ఏర్పాటు చేసి గ్రామాలవారిగా నివేదికను ప్రజా ప్రతినిధుల సమక్షంలో చదివి వినిపిస్తారు. మంగళవారం మండలంలోని 39 గ్రామ పంచాయితిలలో 2019 అక్టోబర్ 1 నుండి మార్చి 31,2023 వరకు వివిధ పనులపై 23,31,86,363 రూ.ల వ్యయాన్ని దేవరకొండ ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో ప్రజా వేదిక డిఆర్‌డివో పిడి కాళిందిని ఆధ్వర్యంలో నిర్వహించారు. మొదటి రోజు నిర్వహించిన 12 గ్రామ పంచాయితీలకు సామాజిక తనిఖీ నిర్వహించగా ఇంకా 27 గ్రామ పంచాయితిలకు ఈ తనిఖీ నిర్వహించాల్సి ఉంది. జాతీయ ఉపాధిహామి పథకంలో చేపట్టిన వివిద పనుల వివరాలను అధికారులు నమోదు చేసుకున్నారు.కాగా ఇప్పటివరకు జరిగిన 12 గామ పంచాయితీలకు సామాజిక తనిఖీలో పలు అవతవకలు బయటపడ్డాయి. దీనిపై అధికారులు వివరణ ఇవ్వాల్సి ఉంది. అధికారుల నిర్లక్ష్యంతో రికార్డులలో అవకతవకలు దొర్లుతున్నాయని, అక్రమాలు జరగుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. అదేవిదంగా ఖర్చుల వివరాలను నమోదు చేయడంలేదని అన్నారు. దీనిపై అధికారులు సమగ్ర విచారణ జరిపించాలని పలువురు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జాను యాదవ్, ఎంపిడివో ఆర్‌కె .శర్మ, ఏపిడి రవీందర్, అంబుడ్ మెన్‌గోరి, విజిలెన్స్ ఆఫీసర్ డిఆర్‌డిఏ నిరంజన్, ఎంపిఓ నరసింహారావు, ఏపివో రామచంద్రయ్య, ఎస్‌ఆర్‌పి రమేష్, గ్రామ పంచాయితీ సరనపంచులు, కార్యదర్శులు, ఈజిఎస్ సిబ్బంది , తదితరులు ఉన్నారు.

# ముస్లీం కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణి

### .. ... విడిఎన్ ఫౌండేషన్

*చింతపల్లి18ఏప్రిల్,ప్రభాతవార్త :*



పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని చింతపల్లి మండల కేంద్రంలో నేడు(బుధవారం) ముస్లీం కుటుంబాలకు విడిఎన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మైనార్టీ కమీటి హాల్‌లో నిత్యావసర సరుకులు పంపిణి చేయనున్నట్లు దేవరకొండ మాజి మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్ తెలిపారు. ముస్లీం సోదర సోదరీమణులు ఎంతో భక్తి శ్రద్దలతో జరుపుకునే రంజాన్ మాసాన్ని ఆనం దంగా జరుపుకోవాలని అన్నారు. సమాజం లో ప్రతి వ్యక్తిపైప్రవక్త ఆశిస్సులు ఉండాలని ఆకాంక్షించారు. కెసిఆర్ నాయకత్వంలో దేశంలో బిఆర్‌ఎస్‌పార్టీ విస్తరించాలని అన్నారు. ముస్లీం సోదర సోదరీమణులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రజలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

*చిట్యాల, ఏప్రిల్ 18 ప్రభాతవార్త*



ప్రజలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి సూచించారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో నిర్వహించిన ఎన్‌సిడి క్యాంపులో ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఎన్‌సిడి క్యాంపును డాక్టర్ కిరణ్ ఆధ్వర్యంలో ప్రజలకు బిపి, షుగర్, టిబి పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఎన్‌సిడి కిట్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మెండే సైదులు, పొన్నం లక్ష్మయ్య, గంట శ్రీనివాస్‌రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు పాదరక్షలు అందజేత

*చిట్యాల, ఏప్రిల్ 18 ప్రభాతవార్త*



పట్టణంలోని సంతోష్‌నగర్ కాలనీలో గల అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు సత్యసాయి సేవా భక్తి బృందం వారు పాదరక్షలు అందజేశారు. వార్డు కౌన్సిలర్ జడల పుల్లమ్మ చిన్న మల్లయ్య యాదవ్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యసాయి సేవా భక్తి మండలికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడిశెట్టి ఝాన్సీ, చందా నాగలక్ష్మి, మేడిశెట్టి భారతమ్మ, ఏళ్ల జ్యోతి, డోగిపర్తి సువర్ణ, పద్మ, అంగన్‌వాడీ టీచర్ దాడి అరుణ, మమత తదితరులు పాల్గొన్నారు.

# మజ్జిగ పంపిణీ

*చిట్యాల, ఏప్రిల్ 18 ప్రభాతవార్త*



మునిసిపాలిటీ పరిశుభ్రత కోసం నిత్యం వార్డుల్లో పనిచేస్తున్న మున్సిపాలిటీ కార్మికులకు 10వ వార్డు కౌన్సిలర్ సిలువేరు మౌనిక శేఖర్ మంగళవారం మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి హాజరయ్యారు. ఎండ తీవ్రతకు ఉపశమనం కలగాలని, గత రెండు రోజులుగా మజ్జిగ అంద జేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు జమీరుద్దీన్, నాయకులు జిట్ట చంద్రకాంత్, ముబీన్, చిత్రగంటి ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయులకు మెరుగైన వైద్యం అందించాలి

*కోదాడ టౌన్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులు, జర్నలిస్టులకు హెల్త్ కార్డులపై నేరుగా కార్పోరేట్ వైద్యశాలల్లో సత్వరం మెరుగైన వైద్య సేవలు అందించాలని బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మల్లెబోయిన అంజియాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని నయానగర్‌లో ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఎండి హమీద్ గుండె సంబంధిత వ్యాధికి గురై అనారోగ్యానికి గురయ్యారు. హైద్రాబాద్‌లో శస్త్రచికిత్స అనంతరం ఆరోగ్యం నిలకడగా ఉండడంతో కోదాడలోని స్వగృహానికి చేరుకుని ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ క్రమంలో మంగళవారం విషయం తెలుసుకున్న అంజియాదవ్ వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి ఆందోళన చెందకుండా మానసిక ప్రశాంతతో ఉండాలని సూచించారు. అనంతరం ఉపశమనంగా కొంత నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో కమలాకర్, వెంకన్న, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే శానంపూడి

గరిడేపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

గ్రామాల్లో సుపరిపాలన అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని హుజుర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మండలంలోని కట్టవారిగూడెం గ్రామంలో మంగళవారం నూతన గ్రామ సచివాలయం భవన నిర్మాణపనులను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు తెలంగాణ ప్రభుత్వం పల్లెల్లో కనీస వసతులకు, గ్రామాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. కొత్త, పాత గ్రామపంచాయతీలలో పంచాయతీ కార్యాలయ భవనాలు, అవసరమైన సిబ్బంది, ట్రాక్టర్ లాంటి సౌకర్యాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. గతంలో ఎన్నడు జరగని అభివృద్ధి నేడు గ్రామాల్లో జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన అనంతరం ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో గ్రామాల రూపురేఖలు మారి పోయాయన్నారు. గ్రామాల్లో పారిశుద్యం, తాగు నీరు, ప్రకృతివనాలు, వైకుంఠధామాలు, రైతు వేదికలాంటి ఏర్పాట్లు జరిగాయని తెలిపారు. మండలం లోని వివిధ గ్రామాల్లో ఇంకా చేయాల్సిన అభివృద్ధి కార్యక్రమాలున్నాయని వాటిని పూర్తిచేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.



### కంటి వెలుగుతో అందరికి వెలుగు – శానంపూడి

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమం అందరికి వెలుగునిచ్చేలా నిలిచిందని హుజుర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మండలం లోని కట్టవారిగూడెం గ్రామంలో మంగళ వారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు కంటి వెలుగు కార్యక్రమంలో ఎంతోమంది వృద్దులకు, యువకులకు, మహిళలకు, చిన్నారులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈకార్యక్రమ ద్వారా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన కళ్లజోడులు, ఆపరేషన్లు ఉచితంగా అందచేస్తున్నట్లు తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపిపి పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్, మాజి మార్కెట్ కమిటి ఛైర్మన్ కడియం వెంకటరెడ్డి, గ్రామ సర్పంచు మీసాల అపర్ణ, ఎంపిటిసిలు సందీప్, రాములునాయక్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షరాలు గండె వినోద, గండె అంజయ్య, బానోతు విటి నానయక్, ఎంపిడివో వనజ, ఎంపివో మౌలానా, పంచాయతీ కార్యదర్శి మన్సూర్ అలీ, కంటి వెలుగు వైద్యాధికారి, సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## పల్లెలో జనసేన జెండా ఎగరాలి

గరిడేపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త



తెలంగాణ ప్రతి పల్లెలో జనసేన జెండా ఎగరాలని హుజుర్‌నగర్ నియోజక వర్గ జనసేన కోఆర్డినేటర్ సరికొప్పుల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. నీతికి నిజాయతీకి నిలువుటద్దంలా నిలిచే జనసేన ఆధినేత పవన్‌కళ్యాణ్ నేతృత్వంలో పార్టీని ముందుకు తీసుకెళ్లేందుకు అభిమానులు, జనసైనికులు కంకణబద్దులై పనిచేయాలని కోరారు. గరిడేపల్లి మండలంలో పార్టీ అభివృద్ధిపై విధివిధానలపై చర్చించారు. జనసేన ఆధ్వర్యంలో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపట్టాలని, సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో అందరి సహకారం తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జనసైనికులు దాసరి వాసు, జంపాల రాకేష్, జంపాల సతీష్, సోమోజు నర్సింహ చారి, ఉల్లెందుల వీరబాబు, మామిడి కరుణాకర్ పెండెం బిక్షం, చామకూరి హరీష్, కీసరి నరేష్, అంజి, నరేష్, పిట్ట సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీవో

నేరేడుచర్ల, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ యార్డులో సహకారసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం హుజుర్‌నగర్ ఆర్డీవో వెం కారెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు రైతులు కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని కోరారు. సిబ్బంది రైతులు తెచ్చే ధాన్యాన్ని తేమశాతాన్ని పరీక్షించుకుని కొనుగోలు చేయాలని కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే ఆయా మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ నాగండ్ల శ్రీధర్, తహసిల్దార్ సరిత, ఆర్ఐ ప్రవీణ్‌కుమార్, సహకార సిబ్బంది, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సిపిఎం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

నేరేడుచర్ల టౌన్ , ఏప్రిల్ 18 ప్రభాతవార్త



రంజాన్ మాసం సందర్భంగా నేరేడుచర్ల లోని రాజీవ్‌నగర్ మసీద్‌లో సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు, పట్టణ కార్యదర్శి కె.నగేష్, సిపిఎం నాయకులు కుంకు తిరపయ్య, నీలా రాంమూర్తి, ఎస్‌కె హఫీజ్, పఠాన్ జానీ, కోడాటి సైదులు, వెంకటేశ్వర్లు, శ్రీను, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

గరిడేపల్లి,ఏప్రిల్ 18 ప్రభాతవార్త



మండల కేంద్రమైన గరిడేపల్లిలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఇఫ్తార్ విందు ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా జనసేన హుజుర్ నగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ సరికొప్పుల నాగేశ్వరరావు మాట్లాడుతు రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు నియమనిష్టలతో చేపట్టే దీక్ష ఎంతో పవిత్రమైనదన్నారు. రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం ద్వారా హిందువు ముస్లింల మధ్య సోదరభావం పెంపొందుతుందన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా జనసేన తరుపున ముస్లిం సోదరులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

## పంచాయితీ కార్యదర్శిపై విచారణ

దామరచర్ల ఏప్రిల్ 18 ప్రభాతవార్త



ప్రభుత్వ శిఖం భూముల అక్రమ నిర్మాణాలకు నిబంధనలకు విరుద్ధంగా అనుమతులిస్తున్నారంటూ దామరచర్ల పంచాయితీ సెక్రటరీపై వచ్చిన ఆరోపణలపై మంగళవారం మండల పంచాయితీ అధికారి మోసిన్ అలీ విచారణ చేపట్టారు. కార్యదర్శి అక్రమాలపై దళిత సంఘాల నాయకులైన ఆలంపల్లి వసంతకుమార్, తాళ్లపల్లి విజయ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో డిపివో ఆదేశాల మేరకు విచారణ చేపట్టినట్లు ఎంపివో మోసిన్ తెలిపారు. సర్వేనెం.82 5, చెరువు శిఖం భూమి అయిన సర్వేనెం.1129, 1100ల్లో ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలకు కబ్జ దారులతో కుమ్మక్కైన పంచాయితీ కార్యదర్శి నిబంధనలకు విరుద్ధంగా ఇంటి నెంబర్లు కేటాయిస్తూ అనుమతులిచ్చా రంటూ కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టామని, పంచాయితీ అసైన్‌మెంట్ రిజిస్టర్లు సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఫిర్యాదుదారుల పంచాయితీ కార్యదర్శి దుర్గయ్య వాంగ్మూలాలు నమోదు చేశామని,ఆయా భూములపై కోర్టు వివాదాలు ఏమైనా ఉన్నాయా వాటి వివరాలు తెలపాల్సిందిగా తహసిల్దార్ కార్యాలయానికి లేఖరాశామని, వారి కార్యాలయం నుండి వివరణ వచ్చిన తర్వాత సమగ్ర రిపోర్ట్‌ను డిపివోకు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పలు కులసంఘాల నాయకులు విచారణకు హాజరై అక్రమాలపై పూర్తి విచారణ జరపాలని లేనిపక్షంలో తాము లోకాయుక్త, హైకోర్టులను ఆశ్రయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌భవన్‌కు స్థలం కేటాయించాలంటూ తహసిల్దార్‌కు వినతి

దామరచర్ల ఏప్రిల్ 18 ప్రభాతవార్త

అంబేద్కర్‌భవన్‌కు కుల సంఘాల కమ్యూనిటీహాళ్ల నిర్మాణం కోసం భూమి కేటాయించాలంటూ మంగళవారం దళిత సంఘాల నాయకులు తహసిల్దార్ గణేష్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రెవిన్యూ కార్యాలయానికి సమీపంలోని సర్వేనెం.825 ప్రభుత్వ భూమి అన్యాక్రాతమై పోతుందని రాత్రికి రాత్రే కబ్జాదారులు భూములను చెరపట్టి అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని వాటిని అరికట్టి ప్రభుత్వ భూమిని కాపాడి ఆ భూములలో



అంబేద్కర్‌భవన్, కుల సంఘాల కమ్యూనిటి హాళ్లకు, గ్రంథాలయానికి దాదాపు ఎకరం భూమి కేటాయించాలంటూ ఎమ్మార్పిఎస్, మాల మహానాడు, బిఎస్‌పి, బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తహసిల్దార్ గణేష్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కోట క్రాంతికుమార్, చందాల సదానందం, తాళ్లపల్లి విజయ్, తాళ్లపల్లి సురేష్, ఆలంపల్లి వసంతకుమార్, పొట్టిపాక సైదులు, నామా రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వినియోగదారుల రక్షణ మండలి సభ్యురాలుగా ధనమ్మ

నేరేడుచర్ల, ఏప్రిల్ 18 ప్రభాతవార్త



సూర్యాపేట జిల్లా వినియోగదారుల రక్షణమండలి నాన్‌అఫిషియల్ సభ్యురాలిగా నేరేడుచర్లకు చెందిన పర్వత ధనమ్మను నియమిస్తు జిల్లా అదనపు కలెక్టర్ మోహన్ రావు ఉత్తర్వులు జారీచేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతు వినియోగదారులకు నాణ్యమైన సేవలందేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. వినియోగదారులు తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు వినియోగదారుల సంఘాలని, జిల్లా వినియోగదారుల రక్షణ మండలిని ఆశ్రయిస్తే సమస్యలు పరిష్కరించబడతాయని తెలిపారు, తనను నియమించిన జిల్లా అదనపు కలెక్టర్ డిఎస్‌వో, జిల్లా వినియోగదారుల కేంద్రం ఇన్‌చార్జీ, వినియోగదారుల సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు.

# టిఆర్ఎస్ తొలి గెలుపు సిద్దిపేట అయితే.... బిఆర్ఎస్ తొలి విజయం మునుగోడుదే

**మునుగోడు ప్రజలకు ఏమి చేసినా తక్కువే**

**బిజెపి ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణలో బిఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం**

**- బిఆర్ఎస్ మండల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి హరీష్‌రావు**



*చౌటుప్పల్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త*

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో టిఆర్ఎస్ పార్టీని స్థాపించిన తొలి నాళ్లల్లో సిద్దిపేట నుంచి టిఆర్ఎస్ బోనీ కొడితే నేడు జాతీయ పార్టీగా బిఆర్ఎస్‌గా రూపాంతరం చెందిన తర్వాత జరిగిన తొలి ఎన్నికలోల మునుగోడును బిఆర్ఎస్‌కు తొలి విజయం అందించిందని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖా మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. చౌటుప్పల్ మండల బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం మంగళవారం చౌటుప్పల్‌లోని ఎస్ఎంఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన సమావేశానికి రాష్ట్ర మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి, ఎంపి లింగయ్య యాదవ్, జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, మాజీ కార్పోరేషన్ చైర్మన్ దేవి ప్రసాద్‌లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంత డబ్బు ఆశ చూపినా మునుగోడు ప్రజలు, బిఆర్ఎస్ శ్రేణులు మొక్కవోని దీక్షతో బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించుకుని నేడు అభివృద్ధికి బాటపలు వేసుకుంటున్న తీరు ఈ ప్రాంత ప్రజలను ఎన్ని సార్లు అభినందించినా తక్కువేనన్నారు. ఈ ప్రాంత ప్రజల రుణాన్ని తీర్చుకోవడం కోసం సిఎం కేసిఆర్ ఇచ్చిన మాట ప్రకారం వంద పడకల ఆస్పత్రిని మంజూరు చేశారన్నారు. కాంగ్రెస్, బిజెపిలు దేశాన్ని దెబ్బతీసే ప్రమదం ఉందన్నారు. ఇరు పార్టీలు దేశంలో పాలిస్తున్న రాష్ట్రాల్లో సైతం లేని విధంగా తెలంగానలో సిఎం కేసిఆర్ నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్, బిజెపిలు తెలంగాణకు వచ్చిన సమయాల్లో డబుల్ ఇంజన్ సర్కార్ అంటారు.. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో డబుల్ ఇంజన్ సర్కార్‌లు ఉన్న సమయంలో చేసిన అభివృద్ధి ఏమిటన్నారు. 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో రైతు బంధు, రైతు భీమా, కల్యాణ లక్ష్మీ తదితర సంక్షేమ పథకాలను ఎందుకు ప్రవేశపెట్టలేదన్నారు. పేపర్ లీకేజి చేసి విద్యార్థుల జీవితాలతో కూడా రాజకీయం చేసేది బిజెపి అన్నారు. ఉదయం పేపర్ లీక్ చేశారు. మధ్యాహ్నం ధర్నా చేశారు. సాయంత్రం పేపర్ లీక్ కాలేదు ఎందుకు ధర్నా అన్నారు. తెలంగాణలో బిజెపి ఎన్ని ట్రిక్స్ చేసినా బిఆర్ఎస్ హైట్రిక్ విజయం సాధించడం ఖాయమన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో గన్ కల్చర్ అయితే తెలంగాణలో అగ్రికల్చర్ అన్నారు. ఎయిమ్స్ ప్రారంభమై నాలుగేళ్ల తర్వాత మోడీ వచ్చి భూమిపూజ చేశారన్నారు. 2014-15 సం.రంలో రూ.3392 కోట్లతో ధాన్యం సేకరిస్తే 2020-21 నాటికి రూ.26,600 కోట్లకు చేరుకుందన్నారు. నాటు ఎరువుల బస్తాల కోసం చౌటుప్పల్‌లో రైతుల సహకార సంఘం ముందు చెప్పుల లైన్లు పెట్టారని, నేడు తెలంగాణ రాష్ట్రంలో ఆ పరిస్థితి లేదన్నారు. మహిళల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. అందుకే మహిళలు బిఆర్ఎస్ వైపు ఉన్నారన్నారు. కంటి వెలుగు ద్వారా దావఖానలు మీ ఇంటి వద్దకే వస్తున్నాయన్నారు. నేడు రైతులు పండించిన వడ్లను కేంద్రం కొనుగోలు చేయమని చెప్పినా సిఎం కేసిఆర్ రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని బరోసా కల్పించారన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలుగా గొప్పలు చెప్పుకునే రోజు వచ్చిందన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత నల్లగొండ జిల్లా తలరాత మారిందని రాష్ట్ర విద్యుత్‌శాఖా మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. రైతన్న సంతోషంగా ఉంటున్నాడంటే అది సిఎం కేసిఆర్ చొరవేనన్నారు. సిఎం కేసిఆర్ సహసోపేతమైన నిర్ణయం తీసుకుని రైతులకు అండగా ఉండటంతో నాడు అన్నమే లేని జిల్లా.. నేడు దేశానికి అన్నం పెట్టే స్థాయికి ఎదిగిందన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత ప్రతి ఇంటికి పథకాలు చేరువయ్యాయన్నారు. తెలంగాణ సంక్షేమం, అభివృద్ధి యావత్ భారతానికి పాకిందన్నారు. గుజరాత్‌తో సహాయ బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఇక్కడి సంక్షేమ పథకాలకు డిమాండ్ పెరిందన్నారు. ఆయా రాష్ట్రాల ప్రజలు తిరుగుబాటుకు సన్నద్ధమౌతున్నారన్నారు. బిఆర్ఎస్‌కు వస్తున్న ఆధరతో హాస్తిన పీఠం కదులుతుందన్న బెంగ బిజెపికి పట్టుకుందన్నారు. సిఎం కేసిఆర్ పేరు వింటేనే ఢిల్లీ బాస్‌కు వణుకు పుట్టుకుంటుందన్నారు. మోడీ సొంత రాష్ట్రంలో పెరిగిన ధారిద్ర్యం 35 శాతానికి పైచిలుకు అర్థాకలితో అలమటిస్తున్నారన్నారు. త్రాగునీరు కొనుక్కునే దుస్థిథతి గుజరాత్ ప్రజలకు దాపురిందన్నారు. విద్యుత్ సరఫరా అక్కడ ఆరు గంటలే ఉంటుందన్నారు. ఆసరా పెన్షన్ కేవలం రూ.600లు అందిస్తారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉచిత విద్యుత్ ఇస్తుంటే గుజరాత్‌లో మోటార్లకు మీటర్లు పెట్టి ముక్కుపిండి వసూళ్లు చేస్తున్నారు. ఉచిత విద్యుత్ మాకెందుకు ఇవ్వడం లేదన్న చర్చ దేశంలోని పలు రాష్ట్రాల్లో సాగుతుందన్నారు. ప్రజా వ్యతిరేకతను చూసి బిజెపి నేతల్లో కలవరం మొదలైందన్నారు. ఏమి చేయలేని బిజెపి తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అడ్డుకునే కుట్ర పన్నుతుందన్నారు. బిఆర్ఎస్ శ్రేణులు బిజెపి కుట్రలను ప్రజా క్షేత్రంలో తెలియపర్చాలన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏ పార్టీ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్న 12 అసెంబ్లీ స్థానాల్లో గులాబి జెండాలు ఎగురవేసి రికార్డు సృష్టించిందన్నారు. ఇక రానున్న ఎన్నికల్లో సైతం 12 స్థానాలను కెవసం చేసుకోవడం ఖాయమన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మరో పార్టీకి తావులేదన్నారు. మునుగోడులో గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలువడంతో అభివృద్ది కుంటుందని, ఉప ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ గెలుపుతో అభివృద్ధి దూసుకెళ్తుందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. తన గెలుపుకు నిరంతరం సహకరించిన పార్టీ శ్రేణులు, నాయకులకు ధన్యవాదాలు తెలుపుతూ ఆయన గెలుపు కోసం సహకరించిన వారి సేవలను ప్రస్తుతిస్తూ కన్నీరు పర్యంతమయ్యారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు పల్లె రవికుమార్, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు, నియోజకవర్గంలోని ఎంపిపిలు, జెడ్పీటిసిలు, సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీ శ్రేణులు తదితరులున్నారు.

# నేను అధికారులకు మాత్రమే ఎమ్మెల్యేను, ప్రజలకు ఎప్పటికీ సైదన్ననే.

**- అభివృద్ధి, సంక్షేమం మన ప్రధాన లక్ష్యం**

**- కాలంతో పోటీపడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుంటున్నాం**

**- పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలి**

**- మన పథకాలను ప్రజలకు ఒకటికి రెండుసార్లు పరిచయం చేయాలి**

**- ముక్త్యాల మేజర్ లిఫ్ట్ ద్వారా నాలుగు మండలాల్లో 56వేల ఎకరాల భూమికి సాగునీరు, తాగునీరుకు కృషి**

**- ఉత్తమ్‌కుమార్‌రెడ్డిది కేవలం పదవీ వ్యామోహం**

**- ప్రజా సంక్షేమం, అభివృద్ధి అనేవి అతనికి పట్టవు అని ఎద్దేవా చేసిన ఎమ్మెల్యే**

**- అబద్దాలు, మాయమాటలతో వస్తున్నవారిని నమ్మవద్దు**

**- నీ రుణం తీర్చుకోలేనిది, నీకు జీవితాతం సేవచేస్తా**



*చింతలపాలెం ఏప్రిల్ 18 ప్రభాతవార్త*

మీ రుణం తీర్చుకోలేనిది... మీకు జీవితాంతం చేస్తానని ఆత్మీయసమే ్మళనంలో హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ మతీన్ కాటన్‌జిన్నింగ్ మి ల్లులో 16 గ్రామపంచాయితీల నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయా ్యరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను అధికారులకు మాత్రమే ఎమ్మెల్యేనని ప్రజలకు ఎప ్పటికీ ఇంటి బిడ్డను సైదన్ననే అని ఆప్యాయంగా మాట్లాడారు. ప్రజల ఆశీరా ్వదంతో మొదటిసారిగా ఎన్నికై నాటినుండి నేటి వరకు సిఎం కెసిఆర్ కృషితో హుజూర్‌నగర్ నియోజకవర్గాని ్న కాలంతో పోటీపడుతూ అభివృద్ధి చేస్తున్నా మన్నారు. గతంలో లేనివిధంగా ఈ మూడు సంవత్సరాలలో చిన్న గ్రామం నుండి పెద్ద గ్రామం వరకు కోట్లరూపా యల నిధులతో గ్రామాలను అభివృద్ధిపథంలో తీర్చిదిద్దామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత ్వం అమలు చేస్తున్న పథకాల ను అన్ని గ్రామాలలో, రాజకీయాలకు అతీతంగా కుల, మత బేధాలకు చోటివ్వకుండా నిష్పక్షపాతంగా ప్రతి ఒక్క రికీ రైతుబీమా, రైతుబంధు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందజేస్తున్నట్లు తెలి పారు. మనం చేసే అభివృద్ధిని ప్రజలు ప్రత్యక్షంగా చూస్తున్నారన్నారు. గ్రామాలను ప్రజాప్రతినిధులు ఒకవైపు అ భివృద్ధి చేస్తూ పార్టీ బలోపేతానికి దృష్టి సారించాలని, అందరినీ కలుపుకొని ప్రజలతో మమేకం కావాలని, నిత్యం ప్రజలతో ఉంటూ వారి సమస ్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. రానున్న ఎన్నికలలో మూడవ సారి కెసిఆర్‌ను ముఖ్యమంత్రిగా చేయాల్సి న బాధ్యత మనపై ఉందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ఆదర్శ నాయకుడు సిఎం కెసిఆర్ అని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా అద్భుతమైన పథకాలను మన రా ష్ట్రంలో ప్రవేశపెట్టి అమలు చేస్తున ్న గొప్పనాయకుడన్నారు. యావత్‌దేశానికి మన రాష్ట్రం దికూ ్సచిగా ఉందన్నారు. అదేవిధంగామన రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్చుకోలేక కేంద్ర ప్రభుత ్వం అనేక రకాల విమర్శలు చేస్తుందన్నా రు. బిజెపి తప్పుడు ప్రచారాలు చేస్తూ సామాన్య ప్రజలపై పన్నుభారం పేరిట, అధిక ధరల పేరిట ప్రజల నడ్డి విరుస్తుందని, అర్థమయ్యేరీతిలో ఇంటింటికి వివరంగా ప్రతిపక్షాలు చేసే కుట్రల గురించి వివరించాలన్నారు. రాబోయే రోజుల్లో గ్రామాల, మండల కమిటిల సమన్వయంతో ముందుకు నడిచి గ్రామాలలో మిగిలిఉన్న పనులను గుర్తించి పూర్తి చేస్తామన్నారు.

**56వేల ఎకరాలకు సాగు నీరు, తాగునీరు అందేలా కృషి ..**

కాళేశ్వరం తర్వాత అతిపెద్ద సాగునీటి ప్రాజెక్ట్‌గా జాన్‌పాడ్, ముక్త్యాల మేజర్ లిఫ్ట్ ఇరిగేషన్‌ల నిరా ్మణ ం చేపట్టబోతున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించి నిధులు మంజూరయ్యాయని, ఈ పథకం ద్వారా నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోని 56వేల ఎకరాల సాగు భూమికి సాగునీరు, తాగునీటికి అందించేలా ప్రభుత్వం అదు ్భతమైన నిర్మాణం రూపొందించిందన్నారు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ గురించి ప్రతిపక్షాలు ప్రజలకు దుష్ప్రచారం చేస్తున్నారని, ప్రజలు వాటిని నమ్మకుండా ఈ కెనాల్ నిర్మాణానికి సహకరించి అభివృద్ధికి తోడ్పడాలన్నారు.

**ఉత్తమ్‌కుమార్‌రెడ్డిది కేవలం పదవీ వ్యామోహ ం... ప్రజా సంక్షేమం, అభివృద్ధి అనేవి అతనికి పట్టవు...**

గతంలో ఆయన చేసిన పదవీకాలంలో నియోజకవర్గం ఏ మాత్రం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఆయన పరిపాలన మీద విసుగెత్తి ప్రజలు నన్ను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా చేసారన్నారు. ఉత్తమ్‌కు నియోజకవర్గంలో పట్టు తప్పిందని అంద రి సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొత్తమద్ది వెంకటరెడ్డి, జడ్పిటిసి చిం తారెడ్డి చంద్రకళ, డిసిసిబి డైరెక్టర్ వేములూరి రంగాచారి, వైస్ ఎంపిపి పొల్నేడి శ్రీనివాసరావు, ఎంపిటిసిలు సై దిరెడ్డి, మహత్యం , నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అంతకుముందు మండలకేంద్రంలో నూతనంగా విలేజ్ ఫ్రెండ్స్‌తో దాబా అండ్ ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ప్రారంభిం చారు. అనంతరం ఆయన క్వాలిటి ఫుడ్‌ను ప్రజలకు అందించాలన్నారు. నాణ్యత ప్రాముఖ్యమన్నారు. ప్రస్తుత కాల ంలో పరిశ్రమ రంగాలలో ఫుడ్ కోర్టు కూడా మంచి వ్యాపారమన్నారు. వ్యాపారంలో విజయం సాధించి మంచిగానడుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో ఉదయ్, గులాం తదితరులు పాల్గొన్నారు.

# చివరి మడికి గోదావరి సాగుజలాలు -ఎమ్మెల్యే

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :

ఆలేరు నియోజకవర్గంలోని చివరి మడి వరకు గోదావరి సాగు జలాలు అందించి రైతుల అభివృద్ధికి తోడ్పతానని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం భువనగిరి మండలం ఎర్రంబెల్లి, వీరవళ్లి వద్ద కాళేశ్వరం జలాలు 16వ ప్యాకేజీకి బొన్యాదిగాని కాలువను అనుసంధానం చేస్తున్నట్లు తద్వారా ఆలేరు ప్రాంతానికి గోదావరి జలాలు రానున్నట్లు వివరించారు. ఎర్రంబెల్లి వద్ద బున్యాదిగాని కాలువకు అనుసంధానం చేసే ప్రదేశాన్ని ఆత్మకూరు మండలంలోని కాలువ పనులను ఆమె పరిశీలించారు. మండలంలో ఇప్పటి వరకు సొంత నీళ్ళతోనే ఇటాచీల ద్వారా కాలువను మరమ్మత్తులు చేస్తున్నట్లు వివరించారు. బస్వాపురం జలాశయం నుండి ప్రారంభమైన కాలువ భువనగిరి మండలంలోని రైల్వే ట్రాక్ కలెక్టర్ కార్యాలయం, కేసారం, పెచికల్‌పహాడ్, తుక్కాపురం, చందుపట్ల, రామచంద్రాపురం గ్రామాల ద్వారా ఎర్రబెల్లికి చేరుకుని అక్కడి నుండి బున్యాదిగాని కాలువ ద్వారా మండలంలోని కాటపెళ్ళి, నాంచారిపేట ద్వారా సాగు నీరు ప్రవహిస్తుందని తెలిపారు. కాళేశ్వరం జలాలతో బీడు



భూములన్నింటిని సస్యశ్యామలం చేయనున్నట్లు ఆమె వివరించారు. 2018వ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కాలువ నిర్మాణం పూర్తి చేసి సాగుజలాలు అందించనున్నట్లు వివరించారు. ఆమె వెంట నీటి పారుదల శాఖ అధికారులు ఉన్నారు.

# రెడ్‌క్రాస్ నిర్వహించే కార్యక్రమాలకు సహకరించండి

## -జిల్లా చైర్మన్ డా.జీ.లక్ష్మీనరసింహారెడ్డి

మోత్కూరు, ప్రభాతవార్త :

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నిర్వహించే స్వచ్ఛంద సేవా కార్యక్రమాలకు పద్మశాలి సంఘం తోడ్పాటు అందించాలని రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ జీ.లక్ష్మినరసింహారెడ్డి కోరారు. మోత్కూరు పట్టణ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా లక్ష్మీనరసింహారెడ్డి మాట్లాడుతూ .. ముఖ్యంగా రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించే రక్తదాన కార్యక్రమాలకు, ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు, ఇతర స్వచ్ఛంద సేవా కార్యక్రమాలకు పద్మశాలీలు తోడ్పాటు అందించాలని, సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు అవ్వాలని సూచించారు. అనంతరం పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు పోచం భిక్షపతి, ప్రధాన కార్యదర్శి జిల్లా రవీందర్, కోశాధికారి వేముల నారాయణ, సహాయ కార్యదర్శులు గుర్రం అంబదాసు, బిరుదు రామకృష్ణ, డైరెక్టర్‌లు



పోచం సత్యలక్ష్మి, జిల్లా సోమయ్య, వంగరి యాదగిరిలను రెడ్‌క్రాస్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోచం కన్నయ్య, రెడ్‌క్రాస్ జిల్లా ఎంసీ మెంబర్లు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, పన్నాల శ్రీనివాసరెడ్డి, ఎస్.ఎన్.చారి, ప్రతినిధులు అనిల్‌చేవూరి, శివ, రశరథ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకోవాలి

## -ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

గుండాల ప్రభాతవార్త:

భూమి మీద పడే ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆమె మండలంలోని వంగాల గ్రామంలో ఫీడర్ ఛానెల్‌లో పేరుకుపోయిన పూడికతీత, మట్టి పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చిన్న నీటి వనరుల్లో జలాలు పెరిగేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమం సర్పంచ్ పాల అబ్బులు అధ్యక్షతన కొనసాగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి.ఖలీల్, ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్, జడ్పిటిసి కోల్కొండ రాములు లక్ష్మి, మాజీ జడ్పి వైస్ చైర్మన్ గడ్డమీద పాండరి, నాయకులు ఇమ్మడి దశరథ, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు దార సైదులు, మార్కెట్ వైస్ చైర్మన్ మూగల శ్రీను, ఉప సర్పంచ్ నర్సి రెడ్డి, వార్డు మెంబర్లు చిప్పలపల్లి



మహేష్, చిప్పలపల్లి స్వరూప శేఖర్, చిప్పలిపల్లి రేణుక శ్రీనివాస్, చిప్పలపల్లి సోమన్న, చిప్పలపల్లి రేణుక ఐలయ్య, టిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు కొప్పుల సోమిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు జటంగి రాజు, కో ఆప్షన్ మెంబర్ రాములు, బుచ్చమ్మ, టిఆర్ఎస్ గ్రామ శాఖ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని మతాలకు నెలవుగా తెలంగాణ

## అందరినీ ఆదరించే కేసీఆర్ మహానాయకుడురంజాన్ కానుకలను అందజేసిన ఎమ్మెల్యే

నార్కట్‌పల్లి, ఎప్రిల్ 18 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాలకు సమానమైన ఆదరణ వారి వారి ముఖ్య పర్వదినాలను లాంఛనంగా నిర్వహించే ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని , అందరినీ ఆదరించే మహా నాయకుడు కేసీఆర్ అని నికరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం ప్రభుత్వం పేద ముస్లిం సోదరులకు అందించే రంజాన్ తోఫాలను ఆయన అర్హులకు అందజేసి మాట్లాడారు. దసరా, క్రిస్మస్, రంజాన్‌లకు పేదలు కూడా ఉచిత రీతిలో పండుగను చేసుకోవాలని సంకల్పించే కేసీఆర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని అన్నారు. నార్కట్‌పల్లిలో తొమ్మిది మంది లబ్ధిదారులకు మంజూరైన షాదీ ముబారక్ చెక్కులను కూడా పంపిణీ చేశారు. సాయంత్రం ఇఫ్తార్ విందునను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, ఎంపిపి సూదిరెడ్డి



నరేందర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు, ఎంపిటిసిలు దుబ్బాక పావని శ్రీధర్, పుల్లెంల ముత్తయ్య, మేకల రాజిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు వాజిద్ అలీ, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దోసాపటి విష్ణుమూర్తి, సాదత్ అలీ, యాసిన్ అలీ, షబ్బీర్, అజీజ్, స్థానిక నాయకులు, యువజన నాయకులు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఆర్‌పై శిక్షణ

మోటకొండూర్, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పంచాయతీ కార్యదర్శులకు, ఉపాధి హామీ సిబ్బందికి డాక్టర్ విజయ్ ఆధ్వర్యంలో గుండెపోటు వచ్చి పడిపోయిన వారికి వెంటనే అందించాల్సిన సీపీఆర్ (కార్డియో పల్మనరీ రిసుస్కిటేషన్) చేసే విధానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఈ.వీరస్వామి, సూపరింటెండెంట్ యశోద, సీనియర్ అసిస్టెంట్‌లు జహంగీర్, వెంకటేశం, ఆసుపత్రి సిబ్బంది ప్రవీన్, పంచాయతీ సెక్రటరిలు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభకు చేయూతనిచ్చిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

నార్కట్‌పల్లి, ఎప్రిల్ 18 ప్రభాతవార్త



తన ప్రతిభను గుర్తించి వచ్చిన అవకాశానికి ఆర్థికంగా చేయూతనిచ్చి తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుని వెండి పతకాన్ని సాధించి అవకాశాన్ని కల్పించిన ఎమ్మెల్యే చిరుమర్తికి కృతజ్ఞలు తెలిపారు నార్కట్‌పల్లికి చెందిన ఉంద్రాతి దీపిక మరియు ఆమె తల్లిదండ్రులు. నేపాల్‌లో జరిగిన ఇంటర్‌నేషనల్ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన దీపిక నేపాల్ వెళ్ళడానికి ఆర్థికంగా సహాయం అందజేశారు. ఈ సస్ఫూర్తితో వెళ్ళిన దీపిక పోటీలలో గెలిచి వెండి పతకాన్ని సాధించింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చిరుమర్తి మంగళవార ం ఆయన క్యాంపు కార్యాలయంలో ఆమెను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. తనను నమ్మి సహకారం అందించిన ఎమ్మెల్యే వారు కృతజ్ఞతలు తెలిపారు.

## వేసవి తాపానికి చలివేంద్రాలు ఊరట కలిగిస్తాయి

నార్కట్‌పల్లి, ఎప్రిల్ 18 ప్రభాతవార్త



వేసవిలో మండే ఎండలకు అక్కడక్కడ ఏర్పాటు చేసే చలివేంద్రాలు బాటసారులకు, బతుజీవులకు సేదతీరుస్తాయని తొండల్‌వాయి గ్రామ సర్పంచ్ బింగి కొండయ్య అన్నారు. మంగళవారం మండలంలోని తొండల్‌వాయి గ్రామంలో బింగి తిరుమలేష్ జ్ఞాపకార్థం తన తనయుడు బింగి మహేశ్ ఏర్పాటు చేసిన రైతు చలివేంద్రంను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో కంచర్ల కుశల్ రెడ్డి, బెల్లి స్టాలిన్, పల్లె సత్యనారాయణ, చింత సతీష్, జడల శివ, బింగి నాగరాజు మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## అందని ఎస్టీ కార్పరోషన్ రుణాలు

పెద్దవూర, ఏప్రిల్18 ప్రభాతవార్త:



నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని ఆరు మండలాలకు 2020-21 సంవత్సరానికి సంబందించి గిరిజనులు దరఖాస్తులు పెట్టుకుని సుమారు రెండేళ్లు అవుతున్నాయి. కానీ ఈ నియోజకవర్గంలో రాజకీయ వర్గపోరు తోటి అర్హులైన వారికి సెలక్ట్ చేయడంలో తీవ్ర ఇబ్బందికరంగా ఉందని అధికారులు దరఖాస్తులను పక్కన పెట్టేశారు. దీనివలన గిరిజనులు తీవ్రంగా నష్టపోయారని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యాక్షులు రమావత్ స క్రునాయక్ అన్నారు. వెంటనే అధికారులు అర్హులైన గిరిజనులను సెలక్ట్ చేసి ఎస్టీ కార్పోరేషన్ రుణాలు వెంటనే ఇవ్వాలన్నారు. అలాగే ప్రతి గ్రామపంచాయతీకి 100యూనిట్లు మంజూరు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు నాగేశ్వరరావునాయక్, రాష్ట్ర నాయకలు మునినాయక్, విద్యార్థి సంఘం నాయకుడు రమావత్ వాలా నాయక్, శివనాయక్, రమేష్‌నాయక్, దసరా నాయక్ పాల్గొన్నారు.

## 14వ వార్డులో కంటి వెలుగు శిబిరం

**తిరుమలగిరి 18 (ప్రభాతవార్త)**

తిరుమలగిరి మున్సిపాల్టీ పరిధిలోని 14వ వార్డు జంగాల కాలనీలో బిలివర్స్ చర్చ్ నందు రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని మున్సిపల్ వైస్ చైర్మెన్ సంకేపల్లి రఘునందన్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. కంటిచూపు మందగించిన వారికి శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించి అవసరమున్న వారికి కంటి అద్దాలు, మందులు ఉచితంగా అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను, వార్డు కౌన్సిలర్ పొన్నం రాజ్యలక్ష్మి, సిహెచ్ఓ బిచ్చునాయక్,



మహేశ్వరం సందీప్‌నేత, కందుకూరు లక్ష్మయ్య, ఫాస్టర్ ప్రభుకుమార్, సంధ్యారాణి, ప్రవలిక, నర్సింహ్మారెడ్డి, పూర్ణశేఖర్, శ్రీలత, విజయ్, ధనమ్మ, వార్డు ఆఫీసర్ సోమయ్య, ఖదీర్, ఆశా కార్యకర్తలు, అంగనివాడి టీచర్లు, ఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

**శాలిగౌరారం 18 (ప్రభాతవార్త)**



ఆరోగ్య సమస్యలు ఎదుర్కోంటున్న ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఇటుకులపహాడ్ సర్పంచ్ అల్లి సైదులు అన్నారు. శ్రీ వేద హాస్పటల్ నకిరేకల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ ఉచిత వైద్య శిబిరంలో 200 మంది పేషెంట్స్‌కు రక్త పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ శేషరాజు, పల్లి సునిత రామచంద్రు, మాజీ సర్పంచ్ మంజు ముత్తయ్య, డాక్టర్ సోమ సంతోష్‌కుమార్, డాక్టర్ సోమ శుశ్రుత, ఫార్మసిస్టు చిలుకూరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి మద్దతు ధర పొందాలి

**నాగారం 18 (ప్రభాతవార్త)**

రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి పండించిన ధాన్యానికి మద్దతు ధర పొందాలని ఎంపిపి కూరం మణి వెంకన్న అన్నారు. మంగళవారం నాగారం మండల కేంద్రంలోని నర్సింహులగూడెం, వర్ధమానుకోట, మాచిరెడ్డిపల్లి, ఈటూరు, ఫణిగిరి గ్రామాల్లో మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఆమె అన్నారు. రైతుల కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ గణేష్, ఏపిఎం ఆనంద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ రాంరెడ్డి, కల్లెట్లపల్లి ఉప్పలయ్య, ఏఈఓలు వసీమ, రమ్య, తేజ, సాయిరాజ్, సిసి రామయ్య, సర్పంచ్‌లు తిగుల్ల స్వరూప, ప్రశాంత్, శోభ, లింగమల్లు, ప్రేమలత, వెంకటరెడ్డి, సరిత, నరసింహరావు, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు దొడ్డి మణెమ్మ, ఉప్పల జానకి, సైదమ్మ, మేడి సరిత, మరియమ్మ, సోమలక్ష్మి, లక్ష్మమ్మ, రేణుక, పర్వీన్, జలాల్, శంకరమ్మ, ఏలేంద్ర, నాగమణి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**తిరుమలగిరి 18 (ప్రభాతవార్త)**

తిరుమలగిరి మండలంలోని రాఘవపురం గ్రామంలో సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి శుభ్రం చేసి కేంద్రాలకు తీసుకవచ్చి ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలుకు ఏ గ్రేడ్ రూ.2060, బి గ్రేడ్ రూ.2040 పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దూపటి అంజలి, వైస్ ఎంపిపి బొడ్డు సుజాత, గ్రామ సర్పంచ్ ధారావత్ మహేష్, తహసీల్దార్ రమణరెడ్డి, ఏపిఎం సైదయ్య, వార్డు సభ్యులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ బోర్డ్ కాలనీ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తా ..

### -మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు

**భువనగిరి, (ప్రభాతవార్త) :**

పట్టణంలోని 10, 26 వార్డుల పరిధిలో ఉన్నటువంటి హౌసింగ్ బోర్డు కాలనిని ఫ్లోర్ లీడర్ ప్రమోద్‌కుమార్ కౌన్సిలర్ ఈరపాక నర్సింహ్ విజ్ఞప్తి మేరకు మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు కమీషనర్ నాగిరెడ్డి మంగళవారం హౌసింగ్ బోర్డ్ కాలనీకి విచ్చేసి పొంగిపొర్లుతున్నటువంటి అండర్ గ్రౌండ్ డ్రైనేజీని పరిశీలించారు. హౌసింగ్ బోర్డ్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను తీర్చే బాధ్యత మాదే అని కౌన్సిలర్‌లకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు మాట్లాడుతూ .. గత 35 సంవత్సరాల క్రితం నిర్మించినటువంటి హౌసింగ్ బోర్డు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నేడు పెరుగుతున్న జనసాంద్రతకు నాలుగు రేట్లు ఎక్కువ కావడంతో ఈ పరిస్థితి ఏర్పడుతున్నదని, ప్రజలు ఈ మరుగునీరుతో ఎలా జీవనం కొనసాగిస్తున్నారని విచారణ వ్యక్తం చేసి త్వరలోనే హౌసింగ్ బోర్డ్ యొక్క అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ



ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ప్రమోద్‌కుమార్ 26వ వార్డు కౌన్సిలర్ సారపాక నర్సింహ, మున్సిపల్ కమీషనర్ నాగిరెడ్డి, మున్సిపల్ డీఈ చారి, మహమ్మద్ అమానత్, కాలనీ వాసులు జిట్టా యాదిరెడ్డి, నర్సిరెడ్డి, గాదె కిషన్, జనార్ధన్‌రెడ్డి, కరుణాకర్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## ముస్లీం సోదరులకు దుస్తుల పంపిణీ

**తిరుమలగిరి 18 (ప్రభాతవార్త)**

తిరుమలగిరి మండలంలోని వెలిశాల గ్రామంలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లీం సోదరులకు 35 వేల రూపాయలతో మంగళవారం సర్పంచ్ ఆకుల వీరన్న దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాలను సమానంగా చూసుకుంటూ అందులో భాగంగా ముస్లీంలకు దుస్తులు పంపిణీ చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల పక్షాన ఉంటున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ అని అన్నారు. ఇలాంటి పార్టీకి అందరం అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దూపటి రవిందర్, కో ఆప్షన్ మెంబర్ మౌలానా ఆజాద్, నాయకులు సురేష్, మత పెద్దలు మౌలిసాబ్, భవాని జాకీర్, వలీపాష, హుస్సేన్, మౌలానా తదితరులు పాల్గొన్నారు.

## రాంనగర్ కాలనీలో సీసీ రోడ్డు పనులు

### -గాంధీనగర్ కాలనీలో కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటును ప్రారంభించిన గ్రామ సర్పంచ్

**ఆత్మకూరు(ఎం) (ప్రభాతవార్త):**

మండల కేంద్రం గాంధీనగర్ కాలనీ, రాంనగర్ కాలనీలలో విద్యుత్ తీగలు వేలాడకుండా అదనపు, కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటు, రాం నగర్ కాలనీ 7వ వార్డులోని గాజుల వలీ ఇంటి దగ్గర నుండి కోల శ్రీను ఇంటి వరకు నూతనంగా సీసీ రోడ్డు పనులను సర్పంచ్ జన్నాయికోడె నగేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ.. గ్రామంలో ప్రజాప్రతినిధుల, అఖిలపక్ష నాయకుల అధికారుల నుండి సహకారం మరింత ఉంటే మరిన్ని అభివృద్ధి పనులను చేయగలుగుతానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, ఉప సర్పంచ్ దొంతరబోయిన నవ్య భాస్కర్, కో ఆప్షన్ మెంబర్ యాస లక్ష్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శి తుమ్మల ఆనంద్, వార్డు సభ్యులు వరికుప్పల శేఖర్, లోడి నాగలక్ష్మి, కోరే మల్లేశం, ఎలిమినేటి మురళి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, సీపీఐ నాయకులు సుల్తాన్ పురుషోత్తం, మాజీ దేవాలయ చైర్మన్ దొంతరబోయిన భాస్కర్,



ఎద్దు వెంకటేశ్వర్లు, దిగోజు నర్సింహాచారి, పైళ్ళ దామోదర్ రెడ్డి, పాశం వెంకట్‌రెడ్డి, ఎలగందుల శ్రీను, యాస వెంకట్‌రెడ్డి, బండారు కనకయ్య, మందడి వెంకట్‌రెడ్డి, పరకాల రాంబాబు, నాతి చంద్రయ్య, విద్యుత్ సిబ్బంది లైన్‌మెన్ గొడిశాల వెంకన్న, జూనియర్ లైన్ మెన్ జన్నాయికోడె మురళి, శాంతి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీ సబ్ సెంటర్‌కు 10 కుర్చీలు, ఫ్యాన్లు బహూకరణ

**మోత్కూరు, (ప్రభాతవార్త) :**

మోత్కూరు ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి స్థానిక పురపాలిక 11వ వార్డు కౌన్సిలర్ గుర్రం కవిత 10 కుర్చీలను, ఒక ఫ్యాన్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. వైద్యం కోసం వచ్చే వారికి సౌకర్యంగా ఉండాలన్న తలంపుతో తాము కుర్చీలను, ఫ్యాన్‌లను అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు రాములమ్మ, సైదులు, కరుణ, పుష్ప, జ్యోతి, శాంతి, నవనీత, పద్మ ఉన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

**ఆత్మకూరు(ఎం) (ప్రభాతవార్త):**

కూరెళ్ల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి సహకారంతో మంజూరు అయిన చెక్కులను లబ్దిదారులు దొంతబోయిన మంజుల వెంకటయ్య, భాషబోయిన లలిత వెంకటయ్య, ఎల్లంకి ఇందిరమ్మ సాయిలు, నార్కట్‌పల్లి అండాలు మత్యగిరిలకు గ్రామసర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య యాదవ్ అందించడం జరిగింది. వైస్ ఎంపీపీ భాషబోయిన పద్మ పాపయ్య యాదవ్, ఆర్‌ఐ చిప్పలపల్లి యాదగిరి, గ్రామ పంచాయతీ కార్యదర్శి గుర్రం వినోద్, జనరంజన్, గ్రామ కో ఆప్షన్ మెంబర్ భాషబోయిన రాములు, ఎంఆర్‌పీఎస్ జిల్లా నాయకులు కూరెళ్ల రమేష్, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బెజ్జంకి బిక్షం, రైతు సంఘం మండల అధ్యక్షులు పుట్ట నర్సిరెడ్డి, గ్రామ రైతు కో ఆర్డినేటర్ కొత్తోజు యశ్వంత్, గ్రామశాఖ సెక్రటరీ జనరల్ గడ్డం



అశోక్, మండల నాయకులు మోతె యాదిరెడ్డి, గ్రామస్తులు భాషబోయిన వెంకటయ్య, దొంతబోయిన వెంకటయ్య, బోయిని నర్సింహ, నార్కట్‌పల్లి మత్యగిరి పాల్గొన్నారు.

# ముస్లింలకు రంజాన్ దుస్తుల పంపిణీ

అడ్డగూడూరు ప్రభాతవార్త:



మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలకు(తోఫా) దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఈనెల 22న రంజాన్ పండుగ పర్వదినం సంతోషంగా జరుపుకోవాలని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ పండుగలకు దుస్తులు పంపిణీ చేయడం తెలంగాణ రాష్ట్రంలోనే ముఖ్యమంత్రి కేసీఆర్‌కే సాధ్యమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ధశరధ నాయక్, ఎంపీపీ దర్శనాల అంజయ్య, జడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి అయోధ్య, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ బాలెంల త్రివేణి దుర్గయ్య, చిర్రగూడూరు సర్పంచ్ పరమేష్ గౌడ్, ముస్లిం పెద్దలు జహంగీర్, మతీన్, సత్తార్, మౌలానా తదితరులు పాల్గొన్నారు.

# కీ॥శే॥ దాచేపల్లి జనార్ధన్ గుప్తా విగ్రహ ఆవిష్కరణ

గుర్రంపోడ్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:



గుర్రంపోడ్ మండలం పోచంపల్లి గ్రామ వాస్తవ్యులు కీర్తిశేషులు దాచేపల్లి జనార్ధన్‌గుప్తా గత సంవత్సరం స్వర్గస్తులైనారు. వారి సంవత్సరికం సందర్భంగా వారి గ్రామం పోచంపల్లిలో కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఎంపిపి మంచికంటి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కీర్తిశేషులు దాచేపల్లి జనార్ధన్ గుప్తా చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజ్జల చెన్నారెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు పోలేని ముత్యాలు, మండల ఉపాధ్యక్షులు వెలుగు రవి, మండల సీనియర్ నాయకులు ధైద శ్రీనివాస్‌రెడ్డి, మేకల వెంకట్‌రెడ్డి, పీకేమల్లేపల్లి సర్పంచ్ అమర్‌నాథ్‌గౌడ్, మాజీ సర్పంచ్ జాల మల్లేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బొంగరాల శ్రీను, యువజన అధ్యక్షులు కుప్ప పృధ్వీరాజ్, మండల యువజన నాయకులు సైదిరెడ్డి, పోచంపల్లి గ్రామశాఖ అధ్యక్షులు పోలేని నరసింహ, కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని వెల్వర్తి గ్రామానికి చెందిన చెవ్వ చంద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా పైళ్ల ఫౌండేషన్ సౌజన్యంతో సమకూర్చిన రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని మంగళవారం సర్పంచ్ అన్న మొరి శౌరి మృతుని కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కల్లూరి రాములు, నానమాల ఉప్పలయ్య, చెవ్వ వెంకటేశం, గుండు శేఖర్, భీమగాని వెంకటేశం, నాగేళ్ల యాదగిరి, శంకరయ్య, మల్లం నరేష్, జనార్ధన్, నర్సింహ, చంద్రమౌళి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# వెదిరె రామచంద్రారెడ్డి క్యాంస్య విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై పెట్టాలని ఎమ్మెల్యేకు వినతి

భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :



ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన భూదాత వెదిరె రామచంద్రారెడ్డి కాంస్య విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంకు బండ్‌పై పెట్టాలని స్థానిక ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డికి భూధాన్ రామచంద్రారెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ప్రపంచ ప్రప్రథమ 100 ఎకరాల భూధాత 1951 ఏప్రిల్ 18న భూమిలేని నిరుపేదలైన హరిజనులకు ధానం చేశారని, అదేవిధంగా స్వయంగా తన హరిజనుల కాలనీలో పాదయాత్ర చేసి వాళ్ళకు అనేక సేవా కార్యక్రమాలు చేసి సమాజంలో హరిజనులకు ప్రత్యేక గుర్తింపు సంపాదించి పెట్టిన మహాత్ముడైన వెదిరె రామచంద్రారెడ్డి కాంస్య విగ్రహాన్ని హైద్రాబాద్‌లోని ట్యాంక్ బండ్ వద్ద పెట్టుటకు ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి కృషి చేసి ముఖ్యమంత్రి కేసిఆర్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్ళాల్సిందిగా ఆ వినతిపత్రంలో కోరినట్లు పేర్కొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన గట్టు తేజస్వి నిఖిల్

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన మన్నె కృష్ణ వడదెబ్బ కారణంతో మృతి చెందడంతో అతని కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని తెరాస యువ నాయకుడు గట్టు తేజస్వి నిఖిల్ మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు విన్నపరెడ్డి నరేందర్‌రెడ్డి, రైతుబంధు మండల కన్వీనర్ కొమ్మిరి శెట్టి నరసింహులు, గ్రామశాఖ అధ్యక్షుడు కల్లూరు వెంకట నరసింహారెడ్డి, కల్లూరి శ్రీనివాస్‌రెడ్డి, వార్డు సభ్యుడు చంద్రహాస్, నాయకులు పల్లెపాటి బాల నరసింహ, కొడపాక సత్తయ్య, రాగుల బుజ్జయ్య, గుంటి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు

గుర్రంపోడ్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:



గుర్రంపోడ్ మండలం బొల్లారం గ్రామానికి చెందిన మెండే ఎల్లయ్య అలివేలు గార్ల కూతురు లక్ష్మి, కుమారులు రవికుమార్, కార్తీక్‌కు నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవం దర్వేశిపురంలోను జీనుకుంట్ల శ్రీశైలం గౌడ్ ఫంక్షన్‌హాల్ జరగగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెల్లపురి కరుణాకర్‌రావు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో బొల్లారం సర్పంచ్ కామల్ల రేవతినరసింహ, ఉప సర్పంచ్ చంద్రశేఖర్, మండల సీనియర్ నాయకులు వెల్లపురి రాంబాబురావు, పొనుగోటి వెంకటరమణ రావు, వెల్లపురి శేఖర్‌రావు, ఎండి సర్వర్, ఎస్‌కె నజీర్, సత్యనారాయణ, గిరిబాబు, లక్ష్మణ్, నారాయణ, శేఖర్, అయితరాజు సైదులు, తరి రమేష్, తరి కుమార్, పావునుగుండ్ల శేఖర్ గౌడ్, నిమ్మల బాలు, తరి శేఖర్, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పూరి గుడిసెకు నిప్పు పెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు

తుర్కపల్లి, ప్రభాతవార్త :



తుర్కపల్లి మండలంలోని పల్లెపాడు స్టేజీ వద్ద గోగుల్‌గుట్ట తండాకు చెందిన ధరావత్ కిస్తు తన పొట్టకూటి కోసం గుడిసెను ఏర్పాటు చేసుకుని కిరాణా సామాన్లు, రొట్టెలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. రాత్రి రెండు గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు గుడిసెకు నిప్పంటించారు. గుడిసె పూర్తిగా కాలిపోయింది. పోలీసులకు సమాచారం అందించడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. గుడిసెలో రూ.40వేల విలువ గల సామాన్లు పూర్తిగా కాలిపోయిందని, గుడిసెను నమ్ముకుని బ్రతుకుతున్న బాధితులు లబోదిబోమంటున్నారు. వారినిక ఎవరైనా ఆదుకోవాల్సిందిగా తండావాసులు కోరుతున్నారు.

# తుర్కపల్లి మండల కేంద్రంలో ఘనంగా ఇఫ్తార్ విందు

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండల కేంద్రంలో మంగళవారం తెరాస యువ నాయకుడు గట్టు తేజస్వి నిఖిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో డిసిసిబి చైర్మన్, టేస్కాబ్ రాష్ట్ర వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముస్లింలకు ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, జెడ్పి వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు విన్నపరెడ్డి నరేందర్‌రెడ్డి, రైతు బంధు మండల కన్వీనర్ కొమ్మిశెట్టి నరసింహులు, ఎంపీటీసీలు పలుగుల నవీన్‌కుమార్, గిద్దె కరుణాకర్, సర్పంచులు పోగుల ఆంజనేయులు, నాంసాన్ సత్యనారాయణ, కల్లూరి ప్రభాకర్‌రెడ్డి, ఇమ్మడి మల్లప్ప, నాగారం మహేందర్, వెన్నుకుచ్చి రామ్మోహన్ శర్మ, రమావత్ మహేందర్ నాయక్, మండల అధికార ప్రతినిధి తలారి శ్రీనివాస్, కో ఆప్షన్ రహమత్, ఉపసర్పంచ్ సీతరాజు, యాకూబ్, భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# సమస్యలు పరిష్కారించేంత వరకు ఉద్యమిస్తాం: జెఏసి

## -రెండో రోజు కొనసాగుతున్న నిరవధిక సమ్మె

మిర్యాలగూడ రూరల్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

విఓఓల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఐకెపి విఓఏ ఉద్యోగుల సంఘం అధ్వర్యంలో గ్రామ నిర్వాహక సహాయకులు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారానికి రెండో రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా సిఐటియు రైతు సంఘం ప్రతినిధులు తిరుపతి రాంమూర్తి, వీరేపల్లి వెంకటేశ్వర్లులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహక సహాయకుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కప్పల లక్ష్మి, బంటు చంద్రకళలు మాట్లాడుతూ విఓఎలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం 26వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. పది లక్షల సాధారణ భీమా, ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలన్నారు. మహిళా సంఘాల వత్తిడి తగ్గించాలని, ఎస్‌హెచ్‌జిలకు వివిఎలర్ అభయాసం డబ్బులు చెల్లించాలని, లైవ్ మీటింగ్స్ రద్దు చేయాలని, అర్హులైన విఓఎలను సిసిలుగా ప్రమోషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు సమ్మెను కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి భాణోతు జాను, మట్టపల్లి చంద్రశేఖర్‌గౌడ్, జగడం లక్ష్మీపార్వతి, నాగలక్ష్మి, రాంబాబు, సావిత్రి, దైద యశోద,శైలజ, రాజేశ్వరి, గౌరమ్మ, లక్ష్మణ్, మంగమ్మ, పుష్ప, నాగమణి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు మద్దతు ధర కల్పనే కొనుగోలు కేంద్రాల లక్ష్యం

తిపురారం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

అరుగాలం శ్రమించి పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పనే ప్రభుత్వ లక్ష్యమని ఎంపిపి అనుముల పాండమ్మ అన్నారు. మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామంలో ఐకెపి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జడ్‌పిటిసి ధనావత్ భారతి, ఎఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డిలతో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎఎంసి చైర్మన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి నిర్వాహకులకు సహకరించాలన్నారు. రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తరలించి సీరియల్ ప్రకారం కాంటాలు వేయించుకొని, అవసరమైన ధృవపత్రాలను నిర్వాహకులకు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఠాగూర్ బాలరాణిబాయి, ఎంపిటిసి అంబటి రాము, ఎపిఎం అశోక్‌కుమార్, బిఆర్ఎస్ మండల పార్టీ



అధ్యక్షులు నరేందర్, నాయకులు నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, ధనావత్ భాస్కర్‌నాయక్, పాక్స్ వైస్‌చైర్మన్ గుండెబోయిన వెంకన్న, డైరెక్టర్ రవి, రాజారాంసింగ్, సిసిలు దేవ్‌సింగ్, మండల సమాఖ్య కార్యదర్శి ఠాగూర్, తదితరులు పాల్గొన్నారు.

# జన ఆరగ్యో సమితి కమిటీ చైర్మన్‌గా ఎంపిపిల ఫోరం జిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు

గుర్రంపోడ్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:

గుర్రంపోడ్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జన ఆరోగ్య సమితి కమిటి ప్రభుత్వ ఆదేశాలనుసారం నియామకం జరిగినది. జనా ఆర్యోగ సమితి కమిటీ చైర్మన్‌గా గుర్రంపోడ్ ఎంపిపి మంచికంటి వెంకటేశ్వర్లు, డిఎంహెచ్ఓ కో చైర్‌పర్సన్, వైద్యాధికారి సభా కార్యదర్శిగా, సభ్యులుగా జెడ్పిటిసి గాలి సరిత రవికుమార్, ఎంపిడిఓ శ్రీపాద సుధాకర్, తహశీల్దార్ హుస్సేన్, సర్పంచ్ షేక్ మస్రత్ సయ్యద్ మియా ప్రభుత్వ ఆదేశానుసారం నియమింపబడ్డారు. చైర్మన్ హోదాలో ఎంపిపి మంచికంటి వెంకటేశ్వర్లు అధ్యక్షనత సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుర్రంపోడ్ మండలంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున మండల ప్రజలు అత్యవసరం అయితేనే బయటికి వెళ్ళాలి తప్ప ఎండలో తిరిగి వడదెబ్బకు గురి కావద్దని తెలిపారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందువల్ల ప్రభుత్వ దావకాణాలోని సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. ఈసందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది కొరత ఉన్నదని ఎంపిపి దృష్టికి తీసుకెళ్ళగా




డిఎంహెచ్ఓ, శాసనసభ్యులు నోముల భగత్ దృష్టికి తీసుకెళ్ళి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీపాద సుధాకర్, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్, అంగన్వాడీ టీచర్లు, డాక్టర్లు, నర్సులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ కిట్స్, కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పైళ్ల

వలిగొండ ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు పండుగలను అందించే కిట్స్, ఇటీవల కాలంలో పెండ్లి అయిన ఆడపడుచులకు అందించే కళ్యాణలక్ష్మి చెక్కులను భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి అందించారు. మంగళవారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పంపిణీ స్థానిక రైతు వేదికలో ఎంపీపీ నూతి రమేష్‌రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కుల, మత అనే తేడా లేకుండా సబ్బండం జాతులలోని నిరుపేద కుటుంబాలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అమలు పర్చారు.




ప్రతి ఒక్కరు పండుగలు సంతోషంగా ఉండాలనే ఉద్దేశంతో రంజాన్ పండుగను పురస్కరించుకోని ప్రభుత్వం తరుపున రంజాన్ కిట్స్‌ను అందిస్తున్నారు అని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి నిరుపేద ఆడపడుచు పెండ్లిలకు రూ.1,00,116 అందించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. వలిగొండ పట్టణాన్ని అన్ని అంగులాలతో సుందర పట్టణంగా తీర్చిదిద్దుతానని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజల మౌళిక వసతులు కల్పించి అభివృద్ధి పరుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గణేష్‌నాయక్, జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి, వైస్ ఎంపీపీ బాతరాజు ఉమబాలనర్సింహా, మార్కెట్ కమిటీ చైర్మన్ కే.కవిత, ఎంపీటీసీ పల్లెర్ల భాగ్యమ్మ రాజు, పీఏసీఎస్ ఆరూర్ చైర్మన్ చిట్టెడి వెంకట్‌రాంరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద గృహ నిర్మాణానికి ఆర్థిక చేయూత

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని నాతాళ్లగూడెం గ్రామానికి చెందిన నిరుపేద గంగపురం సువర్ణ నింటి నిర్మాణానికి భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి సౌజన్యంతో సమకూర్చిన రూ.30వేలు ఆర్థిక సహాయాన్ని మంగళవారం బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు వీరమల్ల బాలేశ్వర్ అందించారు. సర్పంచ్ ఉలిపే మల్లేశం, ఎంపీటీసీ మేటే నర్సింహా, మాజీ ఎంపీటీసీ ఉద్దగిరి భాస్కర్, ఉపసర్పంచ్ పొట్టోల పార్వతమ్మ.

# బూతు స్థాయిలో గెలిస్తే ఏ పదవిలోనైన గెలువచ్చు

వలిగొండ ప్రభాతవార్త:



బూతు స్థాయిలో గెలిస్తే ఏ పదవికి పోటి చేసినా గెలువవచ్చని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి అన్నారు. మంగళవారం జిల్లా అధ్యక్షులు పీ.వీ.శాంసుందర్‌రావు అధ్యక్షతన స్థానిక శివసాయి ఫంక్షన్ హాల్‌లో పోలింగ్ బూత్ స్వశక్తి కరణ అభియాన్ రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా స్వశక్తి కరణ అభియాన్ కార్యక్రమం విస్తృతంగా నిర్వహించడం జరుగుతుంది. బూతు స్థాయిలో 100% కమిటీలను పూర్తి చేయాలని, జిల్లాలో ఆలేరు, భువనగిరి అసెంబ్లీ స్థానలలో 50% కమిటీలు పూర్తి అయ్యాయని, 10 రోజుల్లో కమిటీలు పూర్తి చేయాలని మండల అధ్యక్షులకు, అసెంబ్లీ కన్వీనర్లకు, మండల కో ఆర్డినేటర్లకు సూచించారు. బూత్ స్థాయిలో గెలిస్తే ఎమ్మెల్యే గాని, ఎంపీగా గాని గెలవడం సులభం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు నర్సింగరావు, మొగలయ్య, వేముల నరేందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం భాస్కర్, రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి, పడాల శ్రీనివాస్, సీఎన్‌రెడ్డి, వట్టిపల్లి శ్రీనివాస్, దంతూరి సత్తయ్య, నాగెల్లి సుధాకర్, రాచకొండ కృష్ణ, కణతాల అశోక్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, లచ్చు శ్రీనివాస్‌రెడ్డి, ఎలిమినేటి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ సాయం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన బిక్షపతి కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న బీజేపీ రాజీపేట నాయకులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ మంగళవారం 50 కిలోల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో దైతల శివకుమార్, కొలనుపక యాదమ్మ, వనం బాలమణి, గొడిశెల శ్రీధర్ గౌడ్, భీమగని సాయినాథ్, బింగి కార్తిక్, భీమగని సాగర్, నడిమింటి సిద్ధులు, గొట్టిపాముల సంజీవ, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కో హటావ్ దేశ్ కో బచావో ... గోదా శ్రీరాములు

## -సిపిఐ మోటార్ సైకిల్ యాత్ర ప్రారంభం



**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని మంగళవారం పట్టణంలో అమరజీవి కామ్రేడ్ గోదా యాదగిరి స్మారక స్థూపం నుండి మోటర్ సైకిల్ యాత్రను సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించారన్నారు. కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఫాస్టింగ్ తరహా పాలను అవలంబిస్తూ దేశంలో అధిక రాజకీయ సామాజిక స్వేచ్ఛ పౌర హక్కులను కాలరాస్తూ లౌకిక వ్యవస్థను ధ్వంసం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. దేశ జాతీయ సంపదను గుజరాతి కార్పొరేట్లకు అప్పగించే ప్రయత్నంలో ప్రైవేటికరణకు పాల్పడుతున్నారు అన్నారు. అందుకే జాతీయ పార్టీ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ జయంతి 14 ఏప్రిల్ నుండి మే 14 వరకు దేశవ్యాప్తంగా కార్యక్రమానికి పిలుపునిచ్చిందన్నారు. అందుకే ఈ దేశంలో బిజెపి కో అటావో దేశ్ కో బచావో అనే నినాదంతో సిపిఐ యాత్ర కొనసాగుతుందని అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని, నేటికి డబుల్ బెడ్‌రూమ్ లో అర్హులకు రేషన్ కార్డులు, పెన్షన్లు, దళితలకు మూడెకరాలు, నిరుద్యోగ భృతి ఊసే లేదన్నారు. ఈ రెండు ప్రభుత్వాలు అధికార దాహంతో తప్ప ప్రజా పరిపాలన యోగం కోసం పనిచేయడం లేదని విమర్శించారు. అందుకే ఇంటింటికి సిపిఐ కార్యక్రమం చేత ప్రజలను చైతన్యం చేసి ప్రజాస్వామ్య మధ్య మైనటువంటి సిపిఐ పిలిపిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, చెక్క వెంకటేష్, ఏషాల అశోక్, ఉప్పల ముత్యాలు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్, మండల కార్యదర్శి జిల్లా జానకిరాములు, సహాయ కార్యదర్శిలు పేరబోయిన మహేందర్, కల్లపల్లి మహేందర్, మున్సిపల్ కౌన్సిలర్ దండబోయిన అనిల్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, మండల కార్యవర్గ సభ్యులు బబ్బూరి నాగయ్య, పేరబోయిన బంగారి, రాయగిరి బాలకిషన్, అరే పుష్ప, మునుగుంట్ల నరసమ్మ, గోపగాని రాజు, మాటూరు మల్లయ్య, హేమలత, సబిత, రాజు పెంటయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# యాదగిరిగుట్ట పట్టణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో హాత్ సే హాత్ జోడో యాత్ర జోరుగా సాగుతుంది. ఈ యాత్రను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య చేపడుతున్నారు. ఈ యాత్రలో ప్రతి ఒక కుటుంబాన్ని కలుస్తూ సమస్యలు అడిగి తెలుసుకుంటున్నారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య ఆలేరు నియోజకవర్గ ప్రజలకు చేస్తున్న సేవ కార్యక్రమాలను తెలుపుతున్నారు. ఈ రకంగా ప్రజలకి ప్రభుత్వం చేస్తున్న మోసాలను తెలిపారు. ఈ ఎన్నికల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య గెలుపు ఖాయమని ప్రజలు హామీ ఇస్తున్నారు. ప్రజలకు మంచి చేసే నాయకుడు కావాలని ప్రజలు కోరుతున్నారు. అలాంటి నాయకుడు నియోజకవర్గంలో బీర్ల ఐలయ్య ఉన్నాడని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నేను నాయకుడిగా కాదు సేవకుడిగా పని చేస్తానని ప్రజలకు బీర్ల ఐలయ్య హామీ ఇచ్చారు. ఈ యాత్రలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. కొండపైన ఉద్యోగాలల్లో స్థానిక నిరుద్యోగులకే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అన్నారు. పట్టణ బస్టాండ్ యధావిధిగా కొనసాగిస్తామని, అన్ని ప్రాంతాల బస్సులను ఇక్కడే అపుతామన్నారు. ఆటో కార్మికుల కుటుంబాలను ఆదుకుంటామని అన్నారు. కొండపైకి ఆటోలను అనుమతిస్తామని తెలిపారు. ఆనాలోచితంగా పట్టణంలో నిర్మాణం చేసిన బ్రిడ్జిలు తొలగిస్తామని అన్నారు. కొండపైన, కొండ క్రింద షాపులను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు.



పట్టణానికి పూర్వ వైభవం రావాలి అంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. అభివృద్ధిలో నష్టపోయిన వారికి ఇంటి స్థలాలు, షాపులు ఇచ్చి అన్ని రకాలుగా ఆదుకుంటామని, పట్టణంలో ఇండోర్, అవుట్ డోర్ స్టేడియాన్ని అన్ని సౌకర్యాలతో నిర్మాణం చేస్తామని తెలిపారు. పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. 12 వార్డుల్లో నూతన డ్రైనేజీలు, రోడ్లు నిర్మాణం చేసి పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ సారి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధికారమందిస్తే సబ్బండ వర్గాలను అన్ని రకాలుగా ఆదుకుంటామని బీర్ల ఐలయ్య అన్నారు.

# మహిళా మోర్చా ద్వారా ఆర్థిక సాయం అందించిన పడాల

**రాజాపేట ప్రభాతవార్త:**

మండలంలోని కొండేర్ చెర్వు గ్రామానికి చెందిన ఉచెంతల బాలయ్య గత 4 సంవత్సరాలుగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా ఇటీవల మహిళా మోర్చా గ్రామకమిటీలో భాగంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బుల్లెట్ మాధురికి బాధితుని భార్య సమస్యను వివరించగా, ఈ సమస్యను బిజెపి రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా రూ. 5వేలు ఆర్థిక సహాయం అందించారు. ఆ నగదును జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి బుల్లెట్ మాధురి, మండల అధ్యక్షురాలు బూరుగు రాణిరాంరెడ్డి, మల్లేశం, ప్రకాష్ ఆధ్వర్యంలో బాధితుడి భార్యకి అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కుటుంబ సభ్యులు బిజెపి



పార్టీకి పడాల శ్రీనివాస్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# రాష్ట్రప్లీనరీ సమావేశలకు రాజాపేట ఫోటోగ్రాఫర్లు హాజరు

**రాజాపేట ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ఫోటో, వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ శిల్పకళా వేదికలో హైటెక్ సిటీ మాదాపూర్ ప్లీనరీ సమావేశానికి మంగళవారం రాజాపేట మండలం నుంచి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బిర్రు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు చాట్లపల్లి సిద్ధులు, జిల్లా కార్యవర్గ సభ్యులు పెంటరాజు, భరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథపురం మండలం కోసం 12 గ్రామాల మద్దతు

**రాజాపేట ప్రభాతవార్త:**



మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు కోరుతూ 12 గ్రామాల మద్దతు ప్రకటించారని, పరిసరప్రాంత గ్రామాల ప్రజల పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ మంగళవారం 252వ రోజు చుట్టు ఉన్న గ్రామప్రజాల సమక్షంలో మహిళలు, యువకులు, పెద్దలు పాల్గొన్నారు. కనుగంటి శ్రీనివాస్‌రెడ్డి, చల్లురి చిన్న పోచయ్య, ఎలగందుల శ్రీనివాస్, కలకుంట్ల కొమురయ్య, చేర్యాలబలయ్య, గోళికిరణ్ బల్లనరహరి, కటకం నగేష్, కటకం గణేష్, కటకం శివ, గొట్టిపాముల శ్రీనివాస్, లెల్లెపటిపాపిరెడ్డి ఎదునూరి ప్రభాకర్, లెల్లపాటి నర్సిరెడ్డి, తాటి ప్రభాకర్, పాము సత్తయ్య, ఆడెపు శ్రీశైలం కొనసాగుత్తున్న రిలే నిరాహార దీక్షలు మండల ఏర్పాటే లక్ష్యంగా దీక్షలలో అన్ని గ్రామాల(జెఏసీ) అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

# రజకవాడలో బీర్ల ఫౌండేషన్ క్యాన్ల పంపిణీ

**రాజాపేట ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో రజక వాడలో బీర్ల ఫౌండేషన్ చైర్మన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య సహకారంతో వాటర్ క్యాన్లు మంగళవారం పంపిణీ చేశారు. మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్, మాజీ అధ్యక్షులు మంచాల వీరేశం, నాయకులు మేడిశెట్టి సురేష్, టౌన ఇంచార్జి ఐరేని నవీన్‌కుమార్, శ్రీరాముల ప్రశాంత్, సంగం రాజయ్య, మహిళా సవరణలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్యకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# సమాజంలోని ఆడపిల్లలను కాపాడుకోవడం మనందరి బాధ్యత

## -బేటి బచావో- బేటి పడావోపై ఫ్రంట్ లైన్ వర్కర్స్‌కు అవగాహన సదస్సు

**పెద్దఅడిశర్లపల్లి,ఏప్రిల్18,ప్రభాతవార్త:**
సమాజంలోని ఆడపిల్లలను,మహిళలను సంరక్షణ చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉన్నదని జిల్లా స్త్రీ-శిశు సంక్షేమా అధికారి సుభద్ర అన్నారు,మంగళవారం నాడు మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యలయంలో అంగన్‌వాడి టీచర్స్ కు,ఆశా కార్యకర్తలకు బేటి బచావో- బేటి పడావోపై అవగాహన సదస్సు ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో బాలికల సంరక్షణ కోరకు ఉన్న చట్టాలు,హక్కులపైన వారికి అవగాహణ కల్పించారు.మహిళలు అన్నిరంగాల్లో పోటీ పడటంతో పాటు ముందంజలో ఉండాలని అన్నారు.గ్రామాలలోని తల్లిదండ్రులు పిల్లలకు చిన్నతనంలో పెళ్లిళ్లు చేయడం వలన వచ్చే అనార్ధాలు గురించి తెలియ చేయాలని ఆమె తెలిపారు,యుక్త వయస్సు వచ్చిన తరువాతే బాలికలకు పెళ్లిళ్లు చేయాలన్నారు.మహిళలు అన్ని రంగాలల్లో ముందుండాలని సూచించారు,అమ్మాయిలు,అబ్బాయిల కంటే దేనిలో తక్కువ కాదని ఇద్దరు సమానం అని గ్రామలలోని తల్లి దండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు,ఈ కార్యక్రమంలో సిడిపివో సరళ,ఎసిడిపిఓ శాంతి,సూపర్‌వైజర్స్ రజిత,తారకమ్మ,రాధ,యంఎస్‌కె సభ్యులు సునిత,రాధిక,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఉపసర్పంచి కోమటి ఎల్లేష్ మృతి-పలువురి నివాళులు

**కట్టంగూర్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త**
కట్టంగూర్ మేజర్ గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచి కోమటి ఎల్లేష్ సోమవారం రాత్రి మృతిచెందారు. గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఎల్లేష్ మృతికి పలువురు ప్రజాప్రతినిధులు,మిత్రులు, గ్రామస్తులు తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని వ్యక్తం చేశారు. జడ్పీటిసి తరాల బలరామ్ ఎల్లేష్ మృతదేహంపై పుష్పగుచ్ఛంపై ఉంచి నివాళులర్పించి, కుటుంబసభ్యులను ఓదార్చారు.నివాళులర్పించిన వారిలో నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ,గ్రామశాఖ అధ్యక్షులు చౌగోని జనార్ధన్,ఉపసర్పంచి అంతటి శ్రీనివాస్, సింగిల్‌విండో డైరెక్టర్ నిమ్మల సత్యనారాయణ, మండల



నాయకులు పెద్ది బాలనరసింహగౌడ్, నోముల వెంకటేశ్వర్లు, కానుగు లింగయ్య, ఐతగోని సైదులు, రాచకొండ యాదయ్య, పోగుల అంజయ్య, నిమ్మనగోటి సైదులు, ఆదిమూలం శ్రీనివాస్, కోమటి దశరథ, మేకల సాంబయ్య, రాపోలు వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## రెండవ రోజుకు చేరుకున్న విఓఎల సమ్మె

**డిండి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త**
మండలకేంద్రంలో వివఓలు చేస్తున్న సమ్మె మంగళవారం నాటికి రెండవరోజుకు చేరకుంది. ఐకెపిలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న వీవోఏలకు కనీస వేతనంగా రాష్ట్ర ప్రభుత్వం 26,000/- వేతనాన్ని ఇవ్వాలని,ఆన్లైన్ పేరుతో శ్రమకు మించిన పనులు చేయిస్తూ శ్రమకు తగిన పారితోషికం ప్రభుత్వం ఇవ్వడం లేదని,ఐకెపిలో పనిచేస్తున్న వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.కనీస వేతనంగా నెలకు 26,000/-ఇవ్వాలని,వివోఏ లకు సెర్ప్ నుండి ఐడి కార్డులు ఇవ్వాలన్నారు.అర్హులైన వివో ఏ లను సీసీలుగా ప్రమోషన్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈనిరవధిక సమ్మెలో



నారాయణసింగ్, మల్లేష్ ,దేవస్వామి, మణెమ్మ,నిర్మల,ఫరీదా ,పార్వతమ్మ ,అశ్విని,రాణి,లక్ష్మి,అనిత,సంజీవరెడ్డి,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి

**డిండి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త**
గత నాలుగు సంవత్సరాలుగా తెలంగాణ ప్రభుత్వంలో పనిచేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని కోరుతూ మంగళవారం మండలంలోని పంచాయతీ కార్యదర్శులు ఎంపిడిఓ గిరిబాబు, ఇన్‌చార్జి ఎంపిఓ శ్రావణ్‌కుమార్‌లకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా పలువురు పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే క్రమబద్ధీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని, గడిచిన నాలుగు సంవత్సరాల కాలాన్ని ప్రొహిబిషన్ సర్వీస్ కాలంగా గుర్తించాలని, ప్రస్తుతం పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులందరినీ జెపిఎస్‌లుగా ప్రమోట్ చేస్తూ పనిచేసిన ప్రొహిబీషన్ పీరియడ్‌లో భాగంగా పరిగణించి రెగ్యులర్ చేయాలని విజ్ఞప్తి చేశారు.మృతిచెందిన పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. అర్హులైన సీనియర్ పంచాయతీ



కార్యదర్శులకు పదోన్నతి కల్పించాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో వేణు, సిహెచ్ హరి, జె.నాగరాజు, క్రిష్ణ, అంజి, గిరి, మల్లేష్, గీత, అనూష, రమేష్, సూర్య, నవ్య, రహీం, రాము, సతీష్, శ్రీను, వాసు, నవీణ్, ఉపేందర్, నాగేం ద్రమ్మ, గిరి, స్వామి పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

**మఠంపల్లి ఏప్రిల్ 18 ప్రభాతవార్త**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీ నరసిం హస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా ని ర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శిం చుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్య ్య లు, లక్ష్మినర్సిం హామూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సూరిబాబును పరామర్శించిన మల్లేష్‌గౌడ్

**కట్టంగూర్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త**



మండలంలోని బొల్లేపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, గౌడ సంక్షేమ సంఘం నాయకులు పెద్ది సూరిబాబు ఇటీవల సర్జరీ చేయించుకోవడంతో మంగళవారం బిఆర్ఎస్ జిల్లా నాయకులు, గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు గుండాల మల్లేష్‌గౌడ్ పరామర్శించారు. ఈ సందర్భంగా సూరిబాబు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. మల్లేష్‌గౌడ్ వెంట తండు సోమన్నగౌడ్ ఉన్నారు.

## రెండవ రోజుకు చేరుకున్న విఓఎల సమ్మె

**డిండి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త**
మండలకేంద్రంలో వివఓలు చేస్తున్న సమ్మె మంగళవారం నాటికి రెండవరోజుకు చేరకుంది. ఐకెపిలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న వీవోఏలకు కనీస వేతనంగా రాష్ట్ర ప్రభుత్వం 26,000/- వేతనాన్ని ఇవ్వాలని,ఆన్లైన్ పేరుతో శ్రమకు మించిన పనులు చేయిస్తూ శ్రమకు తగిన పారితోషికం ప్రభుత్వం ఇవ్వడం లేదని,ఐకెపిలో పనిచేస్తున్న వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.కనీస వేతనంగా నెలకు 26,000/-ఇవ్వాలని,వివోఏ లకు సెర్ప్ నుండి ఐడి కార్డులు ఇవ్వాలన్నారు.అర్హులైన వివో ఏ లను సీసీలుగా ప్రమోషన్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈనిరవధిక సమ్మెలో నారాయణసింగ్, మల్లేష్,దే వస్వా మి,మణె మ్మ,నిర్మల ,ఫరీదా,పార్వ తమ్మ,అశ్విని,రాణి,లక్ష్మి,అనిత,సంజీవరెడ్డి,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## సిసి కెమెరాల ఆవశ్యకతను ప్రతి ఒక్కరు గుర్తించాలి

**హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 18 ప్రభాతవార్త**
నేరాలను నియంత్రించడంలో సిసి కెమెరాల ఆవశ్యకతను ప్రతి ఒక ్కరు గుర్తించాలని ఎస్పీ రాజేంద్రప్రసాద్ అన్నారు. పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో



రూ.7.50లక్షలతో ఏర్పాటు చేసిన 40 సిసి కెమెరాలను మంగళవారం ఎస్పీరాజేంద్రప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుతున్న సమాజ విధానం, పద్ధతులు, సాంకేతిక అవసరాలతోపాటు నేరాల సంఖ్య కూడా పెరుగుతుంది. వీటిని నియంత్రించాలంటే ప్రతి పట్టణంలో,ఇంటిలో, గ్రామాలలో, షాపుల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సిసి కెమెరాల ఏర్పాటుకు సహకరించి దాతలకు కృతజ్ఞ తలు తెలిపి వారిని సత్కరించారు. ఈ కార్య క్రమంలో కోదాడ డిఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, సిఐ రామలింగారెడ్డి, ఎస్ఐ కట్టా వెంకటరెడ్డి, కొండల్‌రెడ్డి, రైస్ మిల్లర్ ్స, కిరాణమర్చంట్, గోల్డ్ మర్చంట్, వెజిటబుల్ అసోసియేషన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నిరుపేద ముస్లీం కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణి

**దేవరకొండ,18ఎప్రిల్,ప్రభాతవార్త :**
పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని దేవరకొండ పట్టణం ఎన్‌టిఆర్ నగర్‌లో నిరుపేద ముస్లీం కుటుంబాలకు విడిఎన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం దేవరకొండ మాజి మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్ నిత్యావసర సరుకులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే రంజాన్ మాసాన్ని ముస్లీంలు ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. సమాజంలో ప్రతి వ్యక్తిపైప్రవక్త ఆశిస్సులు ఉండాలని ఆకాంక్షించారు. కెసిఆర్ నాయకత్వంలో దేశంలో బిఆర్ఎస్‌పార్టీ విస్తరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖాజా బాబా, గెల్వయ్య, సదర్, అజిమొద్దిన్, అబ్దుల్‌బాబా, అధిక్, ఖాదర్, ముస్తాఫిర్‌బాబా, మునీర్,ఖరిమ్ బాబా,ముస్లీం పెద్దలు, కాలనీవాసులు , తదితరులు పాల్గొన్నారు.

# విఓఏల సమస్యలు పరిష్కరించాలి

మాడ్గులపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

రైటప్: (మాడ్గులపల్లి 3)



మాడ్గులపల్లి మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ముందు విఓఎలు విధులకు వెళ్లకుండా సోమవారం నుంచి సమ్మెలోకి వెళ్లారు. సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ సిఐటియు జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ మాట్లాడుతూ విఓఎలను విబికెల పేరుతో నియమాలను చేసి గ్రామాలలో సమభావన సంఘాలు ఏర్పాటుచేసి గ్రామ స్థాయిలో గత 20 సంవత్సరాల నుండి గౌరవ వేతనం పేరుతోటి పనిచేస్తున్నారన్నారు. గత పాలకులు రెండువేల రూపాయలు మాత్రమే గౌరవవేతనం ఇచ్చి చేతులు దులుపుకున్నారని, నాటి నుంచి నేటివరకు వీరితో వెట్టిచాకిరి చేయించుకుంటూ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకపోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళా సమాఖ్యల పేరుతోటి లక్షల రూపాయలు బ్యాంకులలో పొదుపుచేస్తూ ప్రభుత్వాలకి ఆదాయ మార్గంగా ఉన్నటువంటి పొదుపు సంఘాలకు గౌడ్‌గా వ్యవహరించే వీరిని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతంగా రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎంబికెలుగా నియమించిన వారిని ప్రమోషన్ల పేరుతో సిసిలుగా ప్రమోట్ చేశారు. కానీ విబికెలను మాత్రం విఓఎలుగా మార్చి ప్రమోషన్స్ ఇవ్వలేదని ఇప్పటికైనా అర్హులైన వారిని ఎంబికెలుగా తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బొంగర్ల వెంకటయ్య , విఓఎల సంఘం నాయకులు శంకర్ దానేలు, సైదమ్మ, రేణుక, యాదమ్మ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బకు గురై ఐకెపి హమాలీ మృతి

మాడ్గులపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త



వడదెబ్బకు గురై నల్గొనూరు పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో హమాలీగా పనిచేస్తున్న వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన మంగళవారం మండలంలోని బొమ్మకల్ గ్రామంలోని దేవతలబావిగూడెంలో చోటు చేసుకుంది. సీత్యాతండాకు చెందిన గ్రామానికి చెందిన రమావత్ జాను(55) రోజు మాదిరిగా ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని లోడు చేయడానికి వెళ్లి బస్తాలను లారీలోకి మోస్తున్న క్రమంలో ఒక్కసారిగా కుప్పకూలిపోయి దుర్మరణం పాలయ్యాడు. మృతునికి నలుగురు పిల్లలు ఉన్నారు. సంఘటన స్థలాన్ని గ్రామ సర్పంచ్ మారుతి వెంకటరెడ్డి, ఐకెపి ఎపిఎం నిజాముద్దీన్, సిసి నాగయ్య తదితరులు చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

వేములపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

వేములపల్లి మండలం రావులపెంట గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన 30మంది నాయకులు గ్రామ సర్పంచ్ దొంతిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపిటిసి నంద్యాల శ్రీరామ్‌రెడ్డి ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఎంఎల్ఏ భాస్కర్‌రావు సమక్షంలో బిఆర్ఎస్‌లో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎంఎల్ఏ భాస్కర్ రావు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరుతున్నారు. సర్పంచ్ వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎంఎల్ఏ భాస్కర్‌రావు ఆధ్వర్యంలో నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను చూసి ప్రజలు పార్టీలో చేరుతున్నారన్నారు.



కార్యక్రమంలో సర్పంచ్ సైదులు, వార్డు సభ్యులు, శీలం సైదులుగౌడ్, రేవెల్లి ఇషాక్, గ్రామశాఖ అధ్యక్షుడు చంద్రయ్య, బిఆర్ఎస్ నాయకులు శీలం జగన్; కత్తుల సైదులు, సంపత్, శీలం సురేష్, పసుల రమేష్, వల్లపుదాసు శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల మెరుపుదాడి

## నలుగురు వ్యక్తుల అరెస్టు

మాడ్గులపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

పేకాట స్థావరంపై దాడిచేసి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న సంఘటన మాడ్గులపల్లి మండలపరిధిలోని కుక్కడం గ్రామశివారులో చోటు చేసుకుంది. ఎస్ఐ కె.నరేష్ తెలిపిన వివరాల ప్రకారం కుక్కడం గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు గ్రామ శివారులో చెరువుకట్ట కిందగల చెట్ల పొదలలో పేకాట ఆడుతున్నారనే సమాచారం అందుకున్న పోలీసులు స్థావరంపై దాడిచేసిన నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.1650నగదు, 4 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎక్కడైనా జూదం ఆడినట్లు గుర్తిస్తే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. వారిపేరు గోప్యంగా ఉంచుతామన్నారు.

# ప్రభుత్వం ఐకెపి కేంద్రాల నిర్వహణ పట్ల నిర్లక్ష్యాన్ని విడనాడాలి

## మాజీ ఎంఎల్ఏ రేపాల శ్రీనివాస్

వేములపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త



ప్రభుత్వం ఐకెపి నిర్వహణ పట్ల నిర్లక్ష్యాన్ని విడనాడి సకాలంలో కాంటాలు జరిగేలా చర్యలు చేపట్టాలని మాజీ ఎంఎల్ఏ రేపాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం మొల్కలపట్నం, రావులపెంట, లక్ష్మీదేవిగూడెం, ఆమనగల్లు గ్రామాల్లోని ఐకెపి కేంద్రాలను పరిశీలించి రైతులతో ముచ్చటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఐకెపిలు ఏర్పాటు చేసి వారం గడుస్తున్నప్పటికీ కాంటాల నిర్వహణ మాత్రం మందకొడిగా సాగుతుండటం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ఐకెపిలలో అవసరమైన బస్తాలను అందుబాటులోకి తీసుకురాలేదన్నారు. రోజువారీ కాంటాలను నిర్వహించి మిల్లుపాయింట్ల వద్ద ధాన్యం దిగుమతికి అధికారులు కృషి చేయాలన్నారు. అకాల వర్షాలు వచ్చినట్లయితే వేలాది బస్తాల ధాన్యం కేంద్రాలలో నీటిపాలయ్యే అవకాశం ఉందన్నారు. తక్షణమే కాంటాలను వేగవంతం చేయాలన్నారు. అనంతరం పలు ఐకెపికేంద్రాలలో రైతులకు, హమాలీలకు పులిహోర ప్యాకెట్లను అందజేశారు. ఈకార్యక్రమంలో రైతులు వెంకన్న, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ విద్యార్థిని, విద్యార్థులకు గ్రూపు4 ఉద్యోగ నియామకాల కొరకు ఉచిత శిక్షణ

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :

తెలంగాణ రాష్ట్ర మైనార్టీ స్టడీ సర్కిల్, మైనార్టీస్ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని మైనార్టీ విద్యార్థిని, విద్యార్థులకు గ్రూపు4 ఉద్యోగ నియామకాల కొరకు సెంటర్‌కు (100) మందికి ఉచిత శిక్షణ కొరకు యువతీ, యువకులు నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా మైనార్టీస్ సంక్షేమశాఖ అధికారి గోశిక బాలకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు కుటుంబ వార్షిక ఆదాయం రూ. 2లక్షల లోపు ఉండాలని నల్లగొండ పట్టణంలో శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. కావున ఆసక్తి, అర్హత కలిగిన విద్యార్థినీ విద్యార్థులు తమ దరఖాస్తులను జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ కార్యాలయం కలెక్టర్ కాంప్లెక్స్, నల్లగొండ నందు ఈనెల 27వ తేది సాయంత్రం 5గంటలలోపు సమర్పించాలని మరిన్ని వివరాలకు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయం ఫోన్ నెంబర్ 9494345471, 7981196060నందు సంప్రదించగలరని తెలిపారు.

# విఓఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

వేములపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త



ఐకెపిలలో పనిచేసే విఓఎలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని విఓఎల సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ అమ్మిరాదేవికి, ఎంపిపి పుట్టల సునీతకు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాలను అందజేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ తమకు కనీస వేతనం రూ.26వేలు, ప్రమాద బీమా కింద మృతి చెందిన కుటుంబాలకు రూ.10లక్షలు ఇవ్వాలని, అర్హులైన విఓఎలను సిసిలుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల విఓఎలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్ముకోండి

## రైతులకు అండగా సిఎం కేసిఆర్

## ఎమ్మెల్యేచిరుమర్తి లింగయ్య

నకిరేకల్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :



రైతులు పండించిన నాణ్యమైన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకొని మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే చిరుమర్తిలింగయ్య పేర్కొన్నారు. అన్నదాతకు బిఆర్ఎస్ ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. నకిరేకల్ మండలం నోముల గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మాద ధనలక్ష్మినాగేష్‌గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ నాగిరెడ్డి మహేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మార్వో ప్రసాద్, నకిరేకల్ మండల ఉపాధ్యక్షుడు జంగయ్యగౌడ్, కాసిం,రాచకొండ శ్రవణ్‌గౌడ్, సోమయాదగిరి, టిఆర్ఎస్ నాయకులు ఐకెపి సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి అండగా ఎన్‌బిఆర్ ఫౌండేషన్

మాడ్గులపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త



మండలంలోని తోపుచర్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం గ్రామశాఖ అధ్యక్షుడు షేక్ సర్దార్ నాయనమ్మ షేక్ చాంద్ బీ(90) గతకొంతకాలంగా అనారోగ్యం సోమవారం రాత్రి మృతిచెందింది. విషయం తెలుసుకున్న నల్లమోతు సిద్ధార్థ ఎన్‌బిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతురాలి అంత్యక్రియలకు హాజరైన బంధువులు, కుటుంబ సభ్యులకు 200మందికి అవసరమైన వసతి భోజన కల్పించారు. మృతదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈకార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ మౌలాలి, వార్డు సభ్యులు షేక్ రహిమత్‌బీ, షేక్ ఖాసీం, బిఆర్ఎస్ నాయకులు షేక్ ఇమామ్ అలీ షేక్ సత్తార్, షేక్ ఖలీల్ పాషా, షేక్ జానిమియా, షేక్ ఉస్మాన్, షేక్ యూసుఫ్, షేక్ జావిద్, షేక్ ఉస్మాన్ రషీద్ పనూర్ తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

చింతపల్లి ,18ఏప్రిల్,ప్రభాతవార్త :



పౌష్టికాహారం తీసుకున్నప్పుడే తల్లికి, చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఐసిడిఎస్ ప్రాజెక్టు పర్యవేక్షకురాలు జ్ఞానేశ్వరి, సుగుణ అన్నారు. మంగళవారం మండలంలోని గొడుకొండ్ల ,ధైర్యపురి తండాలలోని అంగన్వాడి కేంద్రాలలో అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు లీలావతి, సంతోష ఆయాలు, తల్లులు పాల్గొన్నారు.

# పట్టణాలకు ధీటుగా నార్కట్‌పల్లిలో అభివృద్ధి
## దుకాణ సముదాయాలకు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయిస్తాము

### స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, అధికారులు

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త



పట్టణాలకు ధీటుగా నార్కట్‌పల్లిలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి అన్ని వసతులు కల్పించి, సుందరంగా తీర్చిదిద్దుతామని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. పట్టణ కేంద్రంలోని ఆర్‌టిసి బస్టాండ్‌ను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించిన అనంతరం విలేఖరులతో మాట్లాడారు.చాలా సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని చేపడుతున్నామని, ఈ కార్యక్రమంలో భాగంగా దుకాణ సముదాయాలను కోల్పోయే వారికి ఆర్‌టిసి కాంప్లెక్స్ ద్వారా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని అధికారులతో ఫోన్లో సంభాషించి బాధితులకు భరోసా ఇచ్చారు. బాధితుల సౌలభ్యం కోసం కాంప్లెక్స్ నిర్మాణానికి తీసుకోవాల్సిన చర్యల గురించి వారితో చర్చించి సూచనలు అందజేశారు.నార్కట్‌పల్లి లో అమ్మనబోలు రోడ్డు నుండి బస్టాండ్ వరకు ఇరువైపులా చెట్లు నాటించడంతోపాటు సెంట్రల్ లైటింగ్ సిస్టంను ఏర్పాటు చేసి నార్కట్‌పల్లిని సుందరంగా తీర్చిదిద్దుతామని ఆయన అన్నారు.రోడ్డు వెడల్పులో భాగంగా దుకాణాలను కోల్పోయే వారికి ఆర్‌టిసి కాంప్లెక్స్ ద్వారా సరైన వసతులు ఏర్పాటు చేసేలా అధికారులకు సూచిస్తామని, అందరూ పట్టణ అభివృద్ధికి సహకరించాలని ఆయన అన్నారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి, గ్రామ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు, ఎంపిటిసిలు పుల్లెంల ముత్తయ్య, దుబ్బాక పావని శ్రీధర్,మేకల రాజిరెడ్డి,ఆర్‌టిసి అధికారులు ఏఈ సత్యనారాయణ,కిరణ్, డిపో మేనేజర్ వెంకటమ్మ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు పెండింగ్ బిల్లులు చెల్లించి మౌలిక సమస్యలు పరిష్కరించాలి

తిప్పర్తి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:

ఉపాధి కూలీలకు పెండింగ్ బిల్లులు చెల్లించి మౌలిక సమస్యలు పరిష్కరించాలని ఎంపిడిఓ మహేందర్‌రెడ్డికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. తిప్పర్తి మండలంలో ఉపాధి కూలీలకు పెండింగ్ బిల్లులు చెల్లించి మౌలిక సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు మన్నెం బిక్షం గుండమళ్ళ రాములు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి కూలీల సమస్యలపై ఎంపిడిఓకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తిప్పర్తి మండలంలో 26 గ్రామపంచాయితీలు ఉండగా కొన్ని గ్రామాల్లో మాత్రమే పని కల్పించడం జరుగుతుందన్నదని వారు తెలిపారు. కూలీల సంఖ్య తగ్గటానికి సకాలంలో చేసిన పనులకు వేతనాలు రాక పోవడం వల్ల రాష్ట్రాల పరిధిలో ఉన్న వేతనాలు చెల్లింపును ఆన్‌లైన్ పేమెంట్ పేరుతో కేంద్రం బిజెపి ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకోవటం ఇప్పటికే జాబ్‌కార్డు ఆధార్‌కార్డు బ్యాంక్ అకౌంట్ అనుసంధానం పేరుతో రాష్ట్రాలకు రావలసిన కూలీల వేతనాలను నిలిపివేసింది. ఇలాంటి చర్యల ద్వారా కూలీలకు పనికి దూరం చేయటానికి బిజెపి ప్రభుత్వం కుట్ర పన్నుతుందని వారు ఆరోపించారు. కూలీలందరికి పనులు కల్పించాలంటే కేంద్రం బడ్జెట్‌లో రూ.200లక్షల కోట్ల కేటాయించాలని ఆధార్‌కార్డు బ్యాంక్ అకౌంట్ అనుసంధానం రద్దు చేసి పెండింగ్ బకాయిలు గ్రామ పోస్టాఫీస్ ద్వారా వేతనాలు చెల్లించాలని ఉపాధి హామీ పనిని 200రోజులు పెంచి రోజు కూలీ రూ. 600 పెంచాలని ప్రమాద బీమా రూ. 5లక్షలు ఇవ్వాలని పనిముట్లను ప్రతి సంవత్సరం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ



కార్యక్రమంలో సంఘం నాయకులు ఆకిటి లింగయ్య, శరత్ భీమగాని గణేష్, పర్వరాములు, రేణుకా, అంజయ్య, సైదులు,జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

గుండాల ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి మంగళవారం సందర్శించి ఆరోగ్య మహిళా కేంద్రం పనితీరును పరిశీలించారు. మహిళా ఆరోగ్య కేంద్రాల గురించి ఆశా వర్కర్లు గ్రామీణ ప్రాంతాలలో మహిళలకు అవగాహన కల్పించి, గ్రామసభలు నిర్వహించి మహిళల ఆరోగ్య సమస్యలు తెలుసుకోవాలని అన్నారు. వారికి అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తూ పరీక్షలు నిర్వహించి మందులు అందించాలని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రంలో మహిళలకు అందించే వివరాలను వైద్యాధికారి హైమావతిని అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రాథమిక వైద్య కేంద్రానికి మహిళలు వచ్చే విధంగా కిందిస్థాయి సిబ్బంది, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, ఐసిడిఎస్ సిబ్బంది కృషి చేయాలని అన్నారు. అనంతరం మరిపెడిగ గ్రామంలో కంటి వెలుగు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటరమణ, మండల వైద్యాధికారి హైమావతి, గుండాల ఎంపీటీసీ కుంచాల సుశీల పాల్గొన్నారు.

## మైనార్టీలకు కాంగ్రెస్ అండగా ఉంటుంది

మఠంపల్లి ఏప్రిల్ 18 ప్రభాతవార్త



దేశంలో అన్ని వర్గాలకు, కులాలకు సమన్యాయం చేసేది కాంగ్రెస్ పార్టీయేనని నల్లగొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం మఠంపల్లి మండలంలోని రఘునాథపాలెం గ్రామంలో జరిగిన ఇఫ్తార్ విందు కార్య క్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈద్గా దగ్గర మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ.10 లక్షలు ఎంపి నిధులనుండి విడుదల చేస్తున్నట్లు ఆయన చెప్పారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధి తన హయంలో జరిగిందని, కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్ని వర్గాలకు సమన్యాయం చేయగల పార్టీ అని ఆయన అన్నారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ అజారుద్దీన్ మాట్లాడుతూ రాహుల్‌గాంధీ దేశంలో అన్నివర్గాలను కలిసి సమస్యలు తెలుసుకునేందుకు జోడో యాత్రకు దేశంలో అనూహ్య స్పందన వచ్చిందని ఆయన అన్నారు. ఏఐసిసి నాయకులు నవీన్ జావేద్ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ర ంజాన్ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ సోహెల్, కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు మంజునాయక్, నిజాముద్దీన్, మల్లికార్జున్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉప ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం చౌటుప్పల్‌లో వంద పడకల ఆస్పత్రి నిర్మాణం

చౌటుప్పల్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

మునుగోడు ఉప ఎన్నికల్లో ఈ ప్రాంత ప్రజలకు సిఎం కేసిఆర్ ఇచ్చిన మాట ప్రకారం చౌటుప్పల్‌లో రూ.36 కోట్లతో వంద పడకల ఆస ్పత్రిని మంజూరు చేయడం, నేడు ఆ నిర్మాణ పనులను ప్రారంభిసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. చౌటుప్పల్‌లో రూ.36 కోట్లతో మంజూరు అయిన వంద పడకల ఆస్పత్రి నిరా ్మణ పనులను రాష్ట్ర మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు తదితరులతో కలిసి ఆయన మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ రాజధానికి బయట, జాతీయ రహదారిపై ఉన్న చౌటుప్పల్‌లో వంద పడకల ఆస్పత్రిని ఏర్పాటు చేస్తే ఎంతో మందికి మేలు జరుగుతున్న సిఎం కేసిఆర్ నిర్ణయం మేరకు నేడు పనులను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. నేడు భూమి పూజ చేయడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. జాతీయ రహదారిపై నిత్యం ప్రమాదాలు జరుగుతాయని, వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లే సమయాల్లో ఎంతో మంది ప్రాణాలు పోయాయని, అందుబాటులో వైద్యం ఉండాలన్న లక్ష్యంతో ఇక్కడ వంద పడకల ఆస్పత్రిని నిర్మించాలని సిఎం కేసిఆర్ నిర్ణయించారన్నారు. అత్యవసర సమయాల్లో హైదరాబాద్‌కు రావాల్సిన అవసరం లేకుండా పోతుందన్నారు. నియోజకవర్గంలోని మర్రిగూడ మండలంలో 30 పడకల ఆస్పత్రిని మంజూరు చేసుకున్నామన్నారు. నాంపల్లి, చండూరు, మర్రిగూడ, నారాయణపురం మండలాల్లోని పిహెచ్‌సిలను 24/7 ఆస్పత్రులుగా మార్చి మౌలిక వసతులు, వైద్యులను ఏర్పాటు చేయాలని స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి కోరిన వెంటనే వాటిని 24/7 ఆస్పత్రులుగా మార్చుతూ తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వైద్య రంగంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రూ.1300 కోట్ల నిధులతో పనులు జరుగుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత నల్లగొండ జిల్లాకు సిఎం కేసిఆర్ ఎంతో చేశారన్నారు. వచ్చిన వచ్చాక నాలుగు మెడికల్



కళాశాలలను మంజూరు చేస్తే అందులో రెండు ఉమ్మడి నల్లగొండ అయిన నల్లగొండ, సూర్యాపేట జిల్లాలకు కేటాయించారన్నారు. రాష్ట్రం రాక ముందు మూడు డయాలసిస్ సెంటర్లు 3 ఉంటే ఇప్పుడు అవి వంద సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. డయాలసిస్ రోగులకు, వైద్య సేవలతో పాటు ఉచిత బస్‌పాస్ సౌకర్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. తంగడపల్లి పిహెచ్‌సికి రూ.90 లక్షలు మంజూరు చేశామన్నారు. పేదల ఇండ్ల వద్దకే కార్పోరేట్ స్థాయి వైద్యం అందించాలన్న నినాదంతో పల్లె దావఖానలను ప్రారంభించుకున్నామన్నారు. కేసిఆర్ కిట్ ద్వారా 30 శాతం ప్రభుత్వ ఆస్పత్రిలో జరిగే ప్రసవాలు ఇప్పుడు 68 శాతానికి పెరిగిందన్నారు. గతంలో ఎంబిబిఎస్ చదవాలంటే ఉక్రేయిన్, ఫిలిఫెన్సీ వేళ్లే వారన్నారు. కానీ నేడు తెలంగాణ రాష్ట్రంలో 35 మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేసుకుని విద్యార్థులు బయటి దేశాలకు వెళ్లకుండా మెడికల్ కళాశాలలను అందుబాటులోకి తెచ్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. బీబీనగర్‌లోని ఎయిమ్స్ 2018లో ప్రారంభం అయితే మొక్క ప్రధాని మోడీ వచ్చి ప్రారంభించుకోవడం, అంతులో ఓపి తప్పా ఐటి సేవలు లేవన్నారు. ఎయిమ్స్‌పై కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపుతుందన్నారు. కేంద్రం నిధులు ఇవ్వకున్నా సిఎం కేసిఆర్ 8 మెడికల్ కళాశాలలను ప్రారంభించారన్నారు. ఏడాదిలో మరో 9 మెడికల్ కళాశాలలను ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు. మారుమూల ప్రాంతాల్లో సైతం మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేసిన ఘనత సిఎం కేసిఆర్‌దేనన్నారు. ఏప్రిల్ చివరి లోపు రాష్ట్రం అంతటా న్యూట్రిషన్ కిట్లు అందిస్తామన్నారు. జిల్లాల్లో కీమో థెరఫీ సేవలు ప్రారంభిస్తున్నామన్నారు. సూర్యాపేటలో కూడా ఏర్పాటు చేస్తామన్నారు. కేంద్రం తెలంగాణకు ఒక్క మెడికల్ కళాశాల ఇవ్వకున్నా ఈ ప్రాత ప్రజలపై ప్రేమతో విరివిగా మెడికల్ కళాశాలలను సిఎం కేసిఆర్ ఏర్పాటు చేస్తూ తనకున్న పట్టుదలను నిరూపించుకుంటున్నాన్నారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకువసా ్తమన్నారు. రానున్న రోజుల్లో యాదాద్రి జిల్లాల్లో సైతం మెడికల్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల పోరం రాష్ట్ర అధ్యక్షులు పల్లె రవికుమార్, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు, నియోజకవర్గంలోని ఎంపిపిలు, జెడ్పీటిసిలు, సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీ శ్రేణులు తదితరులున్నారు.